REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



పాలకులు అవినీతి పరుడైతే..
నీతిమంతులు జైలు పాలవుతారు

- ఫిడెల్ కాస్ట్రో

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 2 | సంచిక : 74 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 19-11-2023 | పేజీలు : 6

# ఏరోనాటికల్ సొసైటీ అంతర్జాతీయ సదస్సు ప్రారంభం





**ఢిల్లీ, నవంబర్ 18 :** ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా 'ఏరోస్పేస్, ఏవియేషన్ ఇన్ 2047' అంతర్జాతీయ సదస్సు న్యూఢిల్లీలోని యశోభూమి కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం ప్రారంభమైంది. నవంబర్ 18, 19 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ అంతర్జాతీయ సదస్సు, ఎగ్జిబిషన్‌ను రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ దేశంలో ఏరోస్పేస్ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషిస్తూ 75 ఏళ్లు పూర్తి చేసుకున్నందుకు ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియాను ఏఈఎస్ఐని అభి నందించారు. అనంతరం ఎగ్జిబిషన్‌ను ప్రారంభించి, వివిధ పరిశ్రమల ఉత్పత్తులను సందర్శించి స్టార్టప్‌లతో సంభాషిం చారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ దూసుకుపోతోం దని, సైన్స్‌లో భారతీయ మహిళల పాత్ర పెరుగుతోందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. రక్షణ, టూరిజం శాఖ సహాయ మంత్రి అజ య్ భట్ మాట్లాడుతూ రక్షణ రంగంలో దేశం సాధించిన విజయాలు, భారత ప్రభుత్వం విధాన సంస్కరణలు, రక్షణ రంగంలో ఆత్మనిర్భరత దిశగా డీఆర్‌డీవో చేస్తున్న కృషిని అభినందించారు. ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు, డీఆర్‌డీవో చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి అతిథుల ను స్వాగతిస్తూ అధునాతన సామర్థ్యాల సాధనతో దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి అన్ని పరిశోధన, విద్యా సంస్థలు, పరిశ్రమల కృషిని సమన్వయం చేయడంలో ఏరో నాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా పాత్ర గురించి వివరిం చారు. అలాగే ఇస్రో చైర్మన్ సోమనాథ్, సీఎస్ఐఆర్ డీజీ డాక్టర్ కలైసెల్వి, డైరెక్టరేట్ ఆఫ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవ లప్‌మెంట్ సెక్రటరీ డాక్టర్ కామత్, ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్, వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ ఫోర్స్, హాల్ చైర్మన్ అనంత కృష్ణన్, పౌర విమానయాన శాఖ సీనియర్ ఆర్థిక సలహా దారు పీయూష్, టాటా సన్స్ ప్రెసిడెంట్ బన్మాలి అగర్వాల్, యూఎస్ఏ జనరల్ అటామిక్స్ సీఈవో డాక్టర్ వివేక్ లాల్ తదితరులు ప్రసంగించారు. సదస్సు ప్రారంభోత్సవ కార్యక్ర మానికి ప్రముఖులు, నీతి ఆయోగ్ సభ్యులు, భారత ప్రభు త్వ కార్యదర్శులు, వివిధ సంస్థల అధిపతులు, అంతర్జా తీయ నిపుణులు, శాస్త్రవేత్తలు, పారిశ్రామికవేత్తలు, విద్యాస ంస్థలు, స్టార్టప్‌లు, విద్యార్థులతో సహా 1,500 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 200 పరిశ్రమ లు, ఎస్ఎంఈలు, 75 పైగా స్టార్టప్‌లు ఎగ్జిబిషన్‌లో తమ స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి.

## డిసెంబర్ 3న కాంగ్రెస్ ఉండదు

- అవినీతి, అల్లర్లు, నేరాల పట్ల రాజస్థాన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరించింది
- బుజ్జగింపు ధోరణి విధానాలతో నేరస్థులకు స్వేచ్ఛనిస్తోంది
- కాంగ్రెస్ స్వలాభం కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేందుకు వెనుకాడరు
- భరత్‌పుర్ సభలో ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు



**రాజస్థాన్, నవంబర్ 18 :** డిసెంబర్ 3వ తేదీన కాంగ్రెస్ పార్టీ మాయమైపోవడం ఖాయమని ప్రధాని మోడీ అన్నారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భరత్ పుర్‌లో నిర్వ హించిన సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, రాజస్థాన్ సీఎం అశోక్ గెహ్లాట్‌పై ధ్వజమెత్తారు. అవినీతి, అల్లర్లు, నేరాల పట్ల రాజస్థాన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహ రించిందని బుజ్జగింపు ధోరణని విధానా లతో నేరస్థులకు స్వేచ్ఛనిస్తోందని దుయ్య బట్టారు. కాంగ్రెస్ పార్టీ తన స్వలాభం కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టేం దుకు సైతం వెనుకాడదని.. కాంగ్రెస్ పాలనలో రాళ్ల దాడి, కర్ఫ్యూ, అల్లర్ల కారణంగా రాజస్థాన్ ప్రజలు హోలీ, రామనవమి, హనుమాన్ జయంతి మరే ఇతర పండుగను శాంతియుతంగా జరుపుకోలేకపోయారన్నారు. అందువల్ల రాబోయే ఎన్నికల్లో జాదూగర్ (అశోక్ గహ్లోత్)కు ఓటు వేయవద్దని ప్రజలు నిర్ణయించుకున్నారని వ్యాఖ్యానించారు.

# బీఆర్ఎస్.. అత్యంత అవినీతి పార్టీ..

- మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలో భారీగా అవినీతి
- దళితుడిని సీఎం చేస్తానని చెప్పి.. మోసం చేశారు
- అబద్ధాపు ప్రచారాలతో మోసం చేస్తున్నారు
- బీసీలను కేసీఆర్ మోసం చేస్తే.. బీజేపీ అత్యధిక సీట్లు ఇచ్చింది..
- బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు బీసీ ద్రోహోలు
- దేశం, రాష్ట్రంలో 2జీ, 3జీ, 4జీ కుటుంబ పాలన నడుస్తోంది
- కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంలకు విముక్తి కల్గిద్దాం
- బీజేపీ అవకాశం ఇవ్వండి.. రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తాం
- గద్వాల్ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా



**గద్వాల్, నవంబర్ 18 :** బీఆర్ఎస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం తెలంగాణ పర్యటించారు. ఈ సందర్భంగా గద్వాల్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. బీఆర్ఎస్ అత్యంత అవినీతి పార్టీ అని విమర్శలు గుప్పించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలో భారీగా అవి నీతి జరిగిందని ఆరోపించారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశాడని ధ్వజమెత్తారు. సీఎం కేసీఆర్ అబద్ధాపు ప్రచారాలతో ప్రజలన మోసం చేశారని ఫైర్ అయ్యారు. రూ. 70 కోట్లు జోగులాంబ ఆలయ అభివృద్ధికి ప్రధాని మోడీ ఇచ్చారు, కానీ ఆ డబ్బులను కేసీఆర్ ఖర్చు చేయలేదని ఆరో పించారు. గుర్రంగడ్డ, గట్టు రిజర్వాయర్‌ను కేసీఆర్ నిర్మిం చలేదన్నారు. రైతులకు కనీస హక్కులు ఇవ్వకుండా కేసీఆర్ అన్యాయం చేశారని మండిప డ్డారు. కేసీఆర్ సర్కార్ బీసీల ను మోసం చేసింది, కానీ బీజే పీ తెలంగాణలో బీసీలకు అత్య ధిక సీట్లు ఇచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలో వస్తే బీసీ వ్యక్తినే సీఎం చేస్తామని అమిత్ షా మరో సారి స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీసీ ద్రోహులని నిప్పులు చెరిగారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు.. 2జీ, 3జీ, 4జీ పార్టీలని.. తెలంగాణలో ఈ పార్టీలకు విముక్తి కల్పించా లని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చే సమయం వచ్చి ందన్నారు. బీజేపీకి అవకాశం ఇస్తే ఐదేళ్లలో రెండున్నర లక్షల ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తామని అమిత్ షా హామీ ఇచ్చారు.




# 26న కూకట్‌పల్లిలో సేనాని ప్రచారం

- అమిత్ షాతో కలిసి పవన్ కల్యాన్ ప్రచారం
- ఉమ్మడి రాష్ట్రంలో అందరి కృషితోనే హైదరాబాద్ మహా నగరంగా మారింది
- కూకట్‌పల్లిలో గెలిచి రెండు తెలుగు రాష్ట్రాలకు ఓ సందేశమిద్దాం
- జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



హైదరాబాద్, నవంబర్ 18 (జనస్వరం) : జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఈ నెల 26న కూకట్‌పల్లిలో ఎన్ని కల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మ న్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శనివారం కూకట్‌పల్లిలో జనసేన ఐటీ మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ... 26న పవన్ కూకట్‌పల్లిలో ప్రచారం చేస్తారని, ఆ తర్వాత బహిరంగ సభలో పాల్గొం టారన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో కలిసి ఎన్నికల ప్రచా రంలో పాల్గొంటారని తెలిపారు. తెల ంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో శేరిలింగం పల్లి, కూకట్‌పల్లి సీట్ల కోసం అడిగామని, కానీ అనుకోని కారణాల వల్ల శేరిలింగంపల్లి వదులుకోవాల్సి వచ్చిందన్నారు. అందరూ కృషి చేస్తేనే హైదరాబాద్ నగరంగా... మహా నగరంగా మారిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధికి అందరం తోడ్పడ్డామన్నారు. ఏపీ నుంచి వచ్చిన ఎంతోమంది ఇక్కడికి వచ్చి పనిచేసి.. సంపాదించుకున్నది.. ఇక్కడే పెట్టుబడులు పెట్టి అభివృద్ధిలో పాలు పంచుకున్నార న్నారు. టీడీపీ, వైసీపీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోటీ నుం చి విరమించుకున్నాయని, ఇక్కడి వారి తరపున నిలబడేం దుకు జనసేన ఇక్కడ పోటీ చేస్తుందన్నారు. కూకట్‌పల్లిలో గెలిచి రెండు తెలుగు రాష్ట్రాలకు ఓ సందేశం ఇద్దామన్నారు. వర్తమాన రాజకీయాల్లో పవన్ కల్యాణ్ వంటి నాయకుడు లేడన్నారు. రాష్ట్ర, దేశ అభివృద్ధి కోసం బీజేపీతో కలిసి పని చేయాలని నిర్ణయించామన్నారు.

## జీవితం - వి"చిత్రం"




twitter : @telugu toonz

## ఈ రోజు పంచాంగం వేళలు

**తేదీ : 19 నవంబర్ 2023,**

**తిథి :** బహుళ షష్ఠి (ఉ.07:25 వరకు), బహుళ సప్తమి (20తా తె.05:23 వరకు), **నక్షత్రం :** ఉ,షాడ (తె.00:07వ.కు), శ్రావణం (రా.10:49వ.కు), **బ్రహ్మముహూర్తం :** తె 4:50 నుండి తె. 5:39 వరకు, **రాహుకాలం :** సా.04:13 నుండి సా.05:37 వరకు, **యమగండం :** మ.12:01 నుండి మ.01:25

**వర్జ్యకాలం :** తె.03:55ల తె.05:36, 20తా తె.04:17

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 19 నవంబర్ 2023

ఫజర్ : తెల్లవారుజామున గం. 5:08

సూర్యోదయం : ఉదయం గం. 6:22

జొహర్ : మధ్యాహ్నం గం. 12:02

అసర్ : సాయంత్రం గం. 3:16

మఘ్రిబ్ : సాయంత్రం గం. 5:40

ఇష : రాత్రి గం. 6:56

**జన స్వరం**

**విలేకరులు కావలెను**


"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్
జనస్వరం మీడియా

# రాజకీయ రోగం!

## ఎడిటోరియల్




అధినాయకుడికి జ్వరం వచ్చింది. సెక్రటరీ హడావుడి పడిపోయాడు. కంగారుగా వెళ్లి పొలిటికల్ డాక్టర్ ని తీసుకొచ్చాడు. డాక్టర్ థర్మామీటర్ నోట్లో పెట్టాడు. అది ఫెఠేలుమని పేలిపోయింది. ఆయన తెల్లబోయి బీపీ చూశాడు. రక్తపోటు 175175 చూపించింది. డాక్టర్ స్టెతస్కోపు పెట్టి గుండె చప్పుడు విన్నాడు. అది ఎప్పటిలా "లబ్బు... డబ్బు..." అని ఆరోగ్యంగా కొట్టుకోలేదు. "లబో.. దిబో.." అని దూకుడుగా కొట్టుకోసాగింది. ఇదంతా చూసి సెక్రటరీ కాళ్లూ చేతులూ తన్నేసుకున్నాడు.

"ఏం జరిగింది డాక్టర్.." అన్నాడు ఆందోళనగా.

డాక్టర్ ఓసారి కళ్లు మూసుకుని రాజకీయంగా ఆలోచించాడు. తర్వాత తేలికగా ఊపిరిపీల్చుకుని చెప్పాడు.

"మరేం లేదు. ఎన్నికల జ్వరం వచ్చిందంతే. బీపీ నియోజక వర్గాల సంఖ్య చూపిస్తోంది. గుండె గెలుపు భయంతో వేగంగా కొట్టుకుంటోంది.." అన్నాడు.

"మరైతే త్వరగా మందులు రాయండి డాక్టర్..." అన్నాడు సెక్రటరీ.

"ఈ జబ్బుకు రాయడానికేం ఉండదు. చేయడానికే ఉంటుంది..."

"ఏం చేయాలి డాక్టర్..."

"ప్రచారం"

"ఎంత మోతాదులో డాక్టర్..."

"అంతా ఇంతా అని కాదు. ఊరూవాడా మోతెక్కించాలి. లేనిది ఉన్నట్టుగా ఊదరగొట్టాలి. అబద్దాలను నిజాలుగా నమ్మించాలి..."

"ఎలా డాక్టర్?"

"ఎలాగేంటయ్యా... ఇంటింటికీ పోస్టర్లు అతికించండి. ఊర్లలో ఏ గోడనీ ఖాళీగా ఉంచొద్దు. 'నువ్వే మా నమ్మకం... నీదే మా అమ్మకం... నువ్వు లేక మేము లేము... మేము లేక నువ్వు లేవు... నువ్వే మా ఘనత... లేకుంటే లేదు మా భవిత... మా దేవుడు నువ్వే... నీ భక్తుల మేమే...' లాంటి ఏవేవో నినాదాలతో ప్రజలే రాసుకున్నట్టు నింపేయండి. పేపర్లలో ఫుల్ పేజీ యాడ్లు గుప్పించండి. ఆ యాడ్ల నిండా పెద్ద పెద్ద సంఖ్యలను తాటికాయంత పెద్దగా రాయండి. వాటి పక్కన కోట్లు అని రాయించి అన్నేసి నిధులు ఖర్చు చేసినట్లు నమ్మక తప్పని పరిస్థితి కల్పించండి. అధినేత అదోలా నవ్వుతున్న ఫుటోలను వాటి పక్కన అచ్చేయండి. ఇంకా చాలకపోతే ప్రతి మనిషినీ పట్టుకుని పచ్చబొట్టు పొడిపించేయండి. లేకపోతే జనం నుదిటి మీద మీ నేత బొమ్మ బొట్టుగా గుర్తు వేసేయండి. ఆఫీసులకే కాదు, ఇంటింటికీ మీ పార్టీ రంగులు పులిమేయండి. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, పబ్లిక్ ప్రదేశాలు ఏది చూసినా పార్టీ రంగులు రెపరెపలాడిపోవాలి. రాష్ట్రంలో గేదెలు, ఆవుల కొమ్ములకి పార్టీ రంగులు పులమండి. అవి తిరిగిన చోటల్లా మీ ప్రచారం ఊరేగుతుంది. ప్రతి కుక్కని, గొర్రెని పట్టుకుని వాటి తోకలకి పార్టీ జెండాలు కట్టేయండి. అవి తోకలు ఊపినప్పుడల్లా జెండాలు రెపరెపలాడుతాయి. ఇవన్నీ ఫొటోలు తీయించి మీ నేతకి చూపించండి. కాస్తయినా బీపీ తగ్గవచ్చు. బడుల్లో 'వందేమాతరం...' గీతాలు తీసేసి 'వందే మాతరం...' లాంటి పాటలు పాడించండి. 'జనగణమన...' తీసేసి 'జగనన మన అధినాయక జయహే...' అని బెదిరించైనా పాడించండి. ఇవన్నీ వీడియోలు తీయించి మీ నేతకి చూపించండి. కాస్తయినా జ్వరం తగ్గవచ్చు. పోలీసుల చేత కేసులు పెడతామని బెదిరించో, ఇరగదీస్తామని చెప్పించో జనాల చేత 'జేజేలు' కొట్టించండి. అవన్నీ రికార్డు చేయించి మీ నేత గదిలో స్పీకర్ పెట్టించి నిత్యం వినిపిస్తూ ఉండండి. గుండెపోటు నెమ్మదించవచ్చు"

"సరే డాక్టర్. కానీ ఈయన పరిస్థితి ఇంత ఆందోళనకరంగా ఉంది కదా, నిద్ర పట్టడానికేమైనా మత్తు మందు రాస్తారా..."

"ఏం సెక్రటరీవయ్యా నువ్వు? మత్తు మందు ఇవ్వాల్సింది ప్రజలకయ్యా. ప్రస్తుతం నిద్ర పట్టంది వాళ్లకే కదా?"

"దానికేం చేయాలో చెప్పండి సార్..."

"ఏముందయ్యా.. మీరు ప్రవేశపెట్టిన నవరత్నాలో.. బెడ్డలో.. ఆ పథకాలన్నింటినీ జనం చెవిలో ఇల్లు కట్టుకుని ఊదరగొట్టండి. మీ మంత్రులను, ఎమ్మెల్యేలను, కార్యకర్తలను, అకార్యకర్తలను, అకృత్య కర్తలను, అగమ్య కర్తలను, అనుచరులను, అనుయాయులను, వాళ్ల తోకలను, ఆ తోకల ఈకలను పోగు చేసి ఇంటింటికీ వెళ్లమనండి. గడప గడపకీ తిరిగి గగ్గోలు పెట్టమనండి. అవతలి వాళ్లు వినకపోయినా మీరు చెప్పవలసిందేదో చెప్పి చక్కా జారుకోండి. ప్రశ్నిస్తే ప్రత్యర్థి పార్టీ వాడని ముద్రేసి ముందుకు సాగండి. నిలదీస్తే నవ్వుకుంటూ భరించండి. సామాన్యులు సమస్యలు ఏకరవు పెడితే మీరు వినిపించనట్టుగా పారిపోండి. ఆ తర్వాత అలా అడిగిన వాళ్ల పేర్లు రేషన్ కార్డుల్లోను, లబ్దిదారుల జాబితాల్లోను లేకుండా తొలగించండి. దెబ్బకి దార్లోకి వస్తారు. అసలు మీ వాళ్లు ఏఏ గడపలకు వెళుతున్నారో కనుక్కుని ముందుగానే అక్కడి వాళ్లని బెంబేలెత్తించి ఏం మాట్లాడాలో, ఎలా జై కొట్టాలో మాక్ డ్రిల్లు చేయించండి. ఆయా దృశ్యాలు తీసుకొచ్చి మీ నేత గదిలో టీవీ పెట్టించి చూపించండి. పరిస్థితి కుదుట పడొచ్చు..."

"ఓకే సార్. మరి మా నేతకి సెలైన్ ఏమైనా ఎక్కించాలా అండీ?"

"అది కూడా జనానికే ఎక్కించాలయ్యా. ఇప్పటి పరిపాలన తీరుతో డీలా పడిపోయిన వారికి జవసత్వాలు రావాలంటే ప్రతి ప్రజా వైద్యశాలలోనూ సామాన్యులను చేర్పించండి. బలవంతంగానైనా సెలైన్ ఎక్కించేసి అందులో పార్టీ సిద్ధాంతాలను ఇంజెక్ట్ చేయండి. నవరత్నాల మాత్రలు మింగించండి. పథకాల అరకు తాగించండి. అంకెలు నూరి ఆ లేపనాన్ని నుదిటికి పట్టించండి. అబద్ధాల సూది మందు పొడిపించండి. ఎలాగోలా వాళ్లని భ్రమలకు లోను చేసి ఆలోచించలేని అపస్మారక స్థితిలోకి తీసుకురండి. ఇవన్నీ చకచకా చేస్తే మీ అధినాయకుడి పరిస్థితిలో ఏమైనా మార్పు కనిపిస్తుందేమో చూద్దాం..."

"అలాగే డాక్టర్... మరి తీసుకోవల్సిన జాగ్రత్తలు ఏమైనా ఉన్నాయాండీ?"

"చాలా ఉన్నాయయ్యా. నిజాలు రాసే పత్రికలు ఈయన కంట పడకుండా జాగ్రత్త పడండి. ఆ పత్రికలు నిజం రాసిన ప్రతి సారీ, మీ సొంత పత్రికలో అబద్దాలు రాసి అచ్చేత్తించండి. వాటినే ఈయనకు చూపించండి. ఎక్కడా ఏ ప్రతిపక్ష నాయకుడూ సభలు పెట్టకుండా చూసుకోండి. ఎవరైనా బయల్దేరినా సవాలక్ష ఆంక్షలు పెట్టండి. శాంతి భద్రతల పేరుతో ఎక్కడ లేని వెర్రిమొర్రి నిబంధనలు జారీ చేయండి. జనానికి నిజాలు చెప్పి మేలు కొలిపే జననాయకుడెవరైనా బయటకు వస్తే చాలు... ఫలానా సెక్షన్ ప్రకారం ప్రజలకు చెయ్యి ఊపకూడదనీ, ఇంకేదో చట్టం ప్రకారం నవ్వ కూడదనీ, మరేదో సబ్ సెక్షన్ ప్రకారం నిలబడి మాట్లాడకూడదనీ... అప్పటికప్పుడు జీవోలు గట్రా జారీ చేసి, ఇప్పటికే మీకు తొత్తులుగా మారిపోయిన పోలీసు అధికారుల చేతికిచ్చి పంపించమనండి. అలాంటి నాయకుడు ఇచ్చిన పిలుపునకు స్పందించి నిరసన తెలిపేందుకు ప్రజలు సిద్ధమయితే.. మీ గూండాలు, దుండగుల బృందంతో చితగ్గొట్టించండి. ఈ చావగొట్టుడు కార్యక్రమాన్ని దగ్గరుండి విజయవంతం చేయడానికి పోలీసులను ప్రేక్షక పాత్ర వహించమని చెప్పండి. జనం ఎవరైనా తమని కొట్టిన వాళ్లపై కేసులు పెట్టడానికి పోలీసు స్టేషన్లకు వెళితే అక్కడ సిబ్బంది ఎవరూ లేకుండా చూసుకోండి. ఒకవేళ ఉన్నా కేసు నమోదు చేయకండి. ఇంకా వీలుంటే మీ గూండాల చేతే ఎదురు కేసు పెట్టించి, న్యాయం కోసం వచ్చిన వారిపైనే చట్టంలో కాలం చెల్లిన పాత, పురాతన, ప్రాచీన సెక్షన్లన్నీ వెతికి.. అవి బ్రిటిష్ కాలం నాటివైనా, సుల్తానుల కాలం నాటివైనా... కొత్తగా తీసుకొచ్చి ఎఫ్ఐఆర్ నమోదు చేసి అరెస్టులు చేయించండి. అప్పుడే మీ పాలనకు వ్యతిరేక వార్తలేవీ బయటకు రాకుండా ఉంటాయి. ఏమాత్రం ఆయా వార్తల గురించి విన్నా మీ అధినేత ఆరోగ్యం మందగిస్తుంది"

"అయ్యబాబోయ్.. అంత మాటనకండి. ఆయన ఆరోగ్యమే మా మహా భాగ్యం. మరి పథ్యం ఏమైనా ఉందాండీ?"

"పథ్యం ఏమీ లేదు. ఎప్పటిలాగే వాటాలు భోంచేయొచ్చు. అవినీతిని ఆరగించవచ్చు. కానీ సమయం తక్కువగా ఉంది కాబట్టి, మరింత బలవర్థకమైన ఆహారం మాత్రం ఇవ్వండి. పొద్దున్నే బ్రేక్ ఫాస్ట్ కింద కొన్ని భూములు వేయించి పెట్టండి. లంచ్ కి గనులు ఉడికించి పెట్టండి. మద్యం, ఇసుక వ్యాపారాల్లోంచి వచ్చిన లాభాలను పిండి ఆరారా జ్యూస్ పట్టించండి. పెంచిన ధరలు స్నాక్స్‌గా ఇవ్వండి. పెట్రో సెస్సులు, విద్యుత్, రవాణా ఛార్జీలు కుక్కర్లో పెట్టి రాత్రికి డిన్నర్ గా పెట్టండి. వీలయినన్ని రుణాలు తీసుకొచ్చి న్యూట్రిషన్లుగా ఇస్తూ ఉండండి. జనం మీద వేసిన చెత్త పన్నుల లాంటివి విటమిన్లుగా ఇవ్వండి సరిపోతుంది"

"ఓకే డాక్టర్. మీరు చెప్పినవన్నీ చేస్తాం. కానీ చిన్న సందేహమండి. ఒకవేళ ప్రజలకు మత్తు ఎక్కకపోతే? వాళ్లు చైతన్యవంతులై భ్రమల్లోంచి బయటకు వస్తే? నిజాలు, నిజస్వరూపాలు గ్రహిస్తే? అప్పుడేం చేయాలండీ?"

"అప్పుడిక చేసేదేం లేదు. ఐసీయూలో చేర్పించాల్సిందే"


"అంటే...?"

"ఇన్‌క్యూరబుల్ కేస్ యూనిట్"!

# బాలలహక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యత

**- ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ వెబినార్‌లో వక్తలు**

**అనంతపురం, నవంబర్ 18 (జనస్వరం) :** బాలలహక్కుల పరిరక్షణను సామాజిక బాధ్యతగా అందరూ గుర్తించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం, తల్లిదండ్రులు, సమాజం, ఉపాధ్యాయుల సమిష్టికృషి ఎంతైనా అవసరం వుందన్నారు. మానవహక్కుల ప్రకటన తర్వాత బాలలహక్కులు కూడా మానవ హక్కులేననే స్పృహతో 1959లో ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల ప్రకటన చేసిందన్నారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా బాలల హక్కులకు ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. యునైటెడ్ నేషన్స్ చైల్డ్ రైట్స్ కన్వెన్షన్ (యుఎన్ సిఆర్సీ) ప్రకారం 18 సంవత్సరాల లోపు వారందరూ బాలలే అన్నారు. పుట్టుకతో వారికి కలిగే అవసరాలన్నీ బాలలహక్కులేనని చెప్పారు. అంతర్జాతీయ ఒడంబడికల ప్రకారం 18 ఏళ్లలోపు బాలలు 40 రకాల హక్కులను కలిగి ఉంటారని తెలిపారు. వాటిని స్థూలంగా నాలుగు రకాలుగా వర్గీకరించారని చెప్పారు. జీవించే హక్కు (మనుగడ హక్కు), రక్షణ పొందే హక్కు (సంరక్షణహక్కు), అభివృద్ధి చెందే హక్కు (వికాసహక్కు), భాగస్వామ్యపు హక్కు (పాల్గొనే హక్కు) వున్నాయని వివరించారు. ఈ నాలుగు హక్కులతో పాటు ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. బాలల హక్కులను భారత రాజ్యాంగంలో కూడా పొందుపరచారని వివరించారు. నల్లాని రాజేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో "బాలల హక్కులు – చట్టాలు – సామాజిక బాధ్యత" అనే అంశంపై శుక్రవారం సాయంత్రం అంతర్జాల సదస్సు నిర్వహించారు. వెబినార్ కు సభాధ్యక్షులుగా కేంద్రప్రభుత్వ "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు గ్రహీత, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లని రాజేశ్వరి వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా ఆర్.డి.టి. డైరెక్టర్ విశాల ఫెర్రర్, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పరీక్షల విభాగం డీన్ ప్రొ. గిడ్డి వెంకటరమణ హాజరై మాట్లాడారు. విశిష్ట అతిథులుగా భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత, హెల్ప్ సంస్థ ఫౌండర్ కార్యదర్శి నిమ్మరాజు రామ్మోహన్, ఆంధ్రప్రభ సంపాదకులు వై.ఎస్.ఆర్. శర్మ, ప్రముఖ సాహితీవేత్త, సామాజికవేత్త, నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు "కళారత్న" బిక్కి కృష్ణ పాల్గొని ప్రసంగించారు. "బాలలహక్కులు – చట్టాలు – సామాజిక బాధ్యత" అనే అంశంపై చిత్తూరు జిల్లా బాలల పరిరక్షణాధికారి, (డిసిపిఓ) డా. దాసరి సుబ్రమణ్యం కీలకోపన్యాసం చేశారు. ప్రత్యేక అతిథులుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు మేకా సుసత్య రేఖ (రాజమండ్రి), డా. ఎం.ఉమా గాంధీ (విశాఖపట్నం), ప్రముఖ కవయిత్రి, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, మహిళా సంరక్షణ కార్యదర్శి ఎస్. అమ్మాజి బమ్మిడి, ఆత్మీయ అతిథులుగా ప్రముఖ విద్యావేత్త, రచయిత, అనువాదకులు, శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. పతికి రమేష్ నారాయణ, జెజెబి మెంబర్ వై. శ్రీనివాసులు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ మీడియా మేనేజర్, సీనియర్ జర్నలిస్ట్ డొక్కా రాజగోపాల్, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ గౌరవ సలహాదారు గొర్తి వెంకటస్వామి, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సమన్వయకర్త కె. కొండప్ప, సాహిత్య భారతి వ్యవస్థాపక అధ్యక్షులు, రచయిత, ఉపాధ్యాయులు, సీనియర్ జర్నలిస్ట్ గుంటి మురళీకృష్ణ భరద్వాజ్, ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ సుంకర రమేష్, సి.ఇ.ఓ. గుత్తా హరిసర్వోత్తమ నాయుడు తదితరులు పాల్గొన్నారు. వెబినార్ సమన్వయకర్తగా ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సహాయ ప్రొఫెసర్, శ్రీశ్రీ కళావేదిక యూనివర్శిటీల వి ం కన్వీనర్ డా. బత్తల అశోక్ కుమార్ వ్యవహరించారు. అంతర్జాల సదస్సుల్లో పాల్గొని జయప్రదం చేసిన వారికి సిఈఓ గుత్తా హరిసర్వోత్తమ నాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలల ఆసక్తులనేవి వారు పొందే విద్యకు మార్గదర్శకాలుగా ఉండాలని, దీని కోసం తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. ఆటలు, వినోదం పొందడానికి పూర్తి అవకాశాలను పిల్లలు కలిగి ఉండాలని, ఈ హక్కులు పొందడానికి సమాజం, ప్రభుత్వాధికారులు చొరవ చూపాలని కోరారు. భారత రాజ్యాంగం ప్రకారం 6–14 సంవత్సరాల బాలలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యాహక్కు– ప్రకరణ 21ఏ, 14 సంవత్సరాల వయస్సు వరకు ఎలాంటి ప్రమాదకరమైన పనుల్లో ఉండకూడదు/ ఉంచకూడదు– ప్రకరణ 24 (బాలకార్మికత నిషేధం నియంత్రణ చట్టం) (సి.ఎల్.పి.ఆర్.ఏ)–1986) ఎలాంటి దుర్వినియోగం నుంచైనా రక్షణ పొందే హక్కు, వృత్తిలో బలవంతపు ప్రవేశాల నుంచి రక్షణ పొందే హక్కు– ప్రకరణ 39 (ఇ), ఆరోగ్యకరమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యంతో అభివృద్ధి చెందేందుకు సమాన అవకాశాలు, సదుపాయాల హక్కు వున్నాయన్నారు. దోపిడీ నుంచి భౌతికంగా, నైతికంగా, అనాథ కాకుండేలా బాల్యం, యవ్వనాల్ని రక్షించుకునే హక్కు– ప్రకరణ 39 (ఎఫ్) సమానత్వపు హక్కు– ప్రకరణ 14 కల్పించాయన్నారు. మత, జాతి, కుల, లింగ వివక్షకు గురి కాకుండా ఉండే హక్కు– ప్రకరణ 15 వుందన్నారు. అక్రమ రవాణా, కట్టు బానిసత్వం నుంచి రక్షణ పొందే హక్కు– ప్రకరణ 23లో వుందన్నారు. సామాజిక అన్యాయం, అన్ని రకాల దోపిడీ నుంచి రక్షణ పొందే హక్కు– ప్రకరణ 46 ఇచ్చిందన్నారు. మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాటు– ప్రకరణ 15 (3) వున్నాయన్నారు. బాలకార్మిక చట్టం దేశవ్యాప్తంగా 2006 అక్టోబర్ 10 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. ఈ చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు వయస్సు గల బాలబాలికలతో పనులు చేయించుకోకూడదన్నారు. అలా చేయించుకున్న యజమానులకు కనీసం మూడు నెలల నుంచి 12 నెలల వరకు జైలు శిక్ష, రూ.10,000 జరిమానా విధిస్తారని తెలిపారు. నిషేధించిన వృత్తుల్లో బాలబాలికలందరికి ఉచిత భోజన వసతి సౌకర్యాలతో కూడిన ప్రత్యామ్నాయ విద్యను బోధించడానికి ఏర్పాట్లు చేస్తారని చెప్పారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టం–2005 ను బాలల హక్కుల పరిరక్షణకు, బాలలపై జరిగే నేరాలను సత్వరం విచారించి తగు న్యాయాన్ని అందించేందుకు జాతీయస్థాయిలో, రాష్ట్రాల్లో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లు ఏర్పాటు చేయడానికి ఈ చట్టాన్ని రూపొందించారన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టం 2006 జనవరి 20న రాష్ట్రపతి ఆమోదం పొందిందన్నారు. 1989 నవంబర్ 2023న బాలల హక్కులపై ఐక్యరాజ్యసమితి సమా వేశంలో స్వీకరించినవి, 1992 డిసెంబర్ 11న భారత ప్రభుత్వం ఆమోదించిన బాలల హక్కులను ఈ చట్టంలో పొందుపరిచారన్నారు. ఈ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఒక నోటిఫికేషన్ ద్వారా మార్చి 2007లో బాలల హక్కుల కోసం జాతీయ కమి షన్‌ను ఏర్పాటు చేసిందన్నారు. 0 నుంచి 18 సంవత్సరాల లోపు వారిని బాలలుగా పరిగణిస్తారని చెప్పారు. నిర్భయ ఉదంతం తర్వాత వచ్చిన తీవ్రమైన విమర్శల నేపథ్యంలో ఈ చట్టానికి సవ రణ చేస్తూ క్రూరమైన నేరాలకు పాల్పడిన కేసుల్లో 16–18 ఏళ్ల బాలలను జువైనల్ చట్టం కింద కాకుండా భారతీయ శిక్ష స్మృతి (ఐపిసి) కింద విచారిస్తారని, దీన్ని లోక్ సభ 2015 మే 7న ఆమోదించిందన్నారు. బాల కార్మిక నిషేధ, నియంత్రణ చట్టానికి (1986) సవరణలు చేస్తూ, 2015 మే 13న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం బాలకార్మిక నిషేధ, నియంత్రణ చట్టంలో సవరణలకు ఆమోదం తెలిపిందన్నారు. 14 ఏళ్లలోపు బాలబాలికలను అన్ని వృత్తులు, ప్రక్రియల్లో నియమించడాన్ని నిషేధించారని చెప్పారు. ఉద్యోగ నియామకానికి నిషేధ వయస్సును విద్యా హక్కు చట్టం (2009)లో పేర్కొన్న విధంగానే ఉంటాయని, వాటికి కొన్ని మినహాయింపులుంటాయని వివరించారు. బాలల హక్కుల అమలుకు ప్రభుత్వం చేసిన చట్టాల్లో బాలల చట్టం– 1933, బాలల ఉద్యోగ కల్పనా చట్టం–1938, కర్మాగారాల చట్టం– 1948 వున్నాయన్నారు. కనీస వేతన చట్టం (1948) బాలలను ఏ రకమైన పనిలోకి తీసుకున్నా ఈ చట్టం ప్రకారం శిక్షార్హులని చెప్పారు. ప్లాంటేషన్ కార్మిక చట్టం (1951) ప్రకారం 12 సంవత్సరాలు నిండని బాలలను ప్లాంటేషన్ పనుల్లోకి తీసుకోకూడదన్నారు. గనుల చట్టం (1952) : 16 సంవత్సరాల లోపు బాల శ్రామికులను గనుల్లో నియమించడం నిషేధమన్నారు. మోటారు రవాణా కార్మిక చట్టం (1961) : 15 సంవత్సరాల లోపు బాలలను మోటారు రవాణా రంగంలో నియమించ కూడదన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (కాండాక్ట్) రూల్స్ (1961): ప్రభుత్వ ఉద్యోగులైతే పిల్లలను ఏ రకమైన పనిలో పెట్టుకున్నా ఈ చట్టం ప్రకారం శిక్షార్హులుని తెలిపారు. వెట్టిచాకిరి నిర్మూలన చట్టం (1976): బాలలను జీతగాళ్లుగా తీసుకుంటే నేరమన్నారు. ఫ్యాక్టరీ చట్టం (1982): 14 సంవత్సరాల లోపు బాలబాలికలను ఫ్యాక్టరీ పనుల్లో నియమించుకోవడం నిషేధించారని చెప్పారు. బాలకార్మిక నిషేధ చట్టం (1986): 14 సంవత్సరాల లోపు వారిని పనుల్లోకి నియమించుకోవడం నిషేధమన్నారు. బాల కార్మిక చట్టం 1986, ఏపీ షాప్స్/ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1988 : 14 సంవత్సరాల లోపు బాలలతో పనిచేయించే సంస్థల యజమానులు ఈ చట్టం ప్రకారం శిక్షార్హులన్నారు. జువైనల్ జస్టిస్ యాక్ట్ (2000): నేరారోపణ నుంచి విముక్తి పొందే హక్కు, బాలలహక్కుల పరిరక్షణ కమిషన్ చట్టం–2005, బాలలకు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం– 2009, లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం– 2012, బాలల న్యాయం (బాలల పట్ల (శ్రద్ధ, సంరక్షణ) సవరణ చట్టం–2013: శ్రద్ధ, రక్షణ అవసరమైన బాలలు ముఖ్యంగా సంఘర్షణలో ఉన్న బాలల సంక్షేమం కోసం ఈ చట్టం చేశారని వివరించారు.





## నైపుణ్యాలు సొంతం చేసుకుంటే.. ఉద్యోగాలు సాధించొచ్చు

**బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వెంకటేష్**



**మామిడికుదురు, నవంబర్ 18 (జనస్వరం) :** డిగ్రీ విద్య అభ్యసనలో ఉండగానే ఆయా నైపుణ్యాలు సొంతం చేసుకుంటే పలు ఉద్యోగ పరీక్షల్లో విజయం సాధించొచ్చునని బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వెంకటేష్ అన్నారు. మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డి.వి.వి.సత్యనారాయణ అధ్యక్షతన శనివారం జరిగిన "బ్యాంకుల్లో ఉద్యోగ అవకాశాలు" సెమినార్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులకు చక్కటి అవకాశాలు కల్పిస్తున్న రంగాల్లో బ్యాంకింగ్ ఒకటని చెప్పారు. బ్యాంక్ కొలువులు అంటే క్లరికల్, ప్రొబేషనరీ ఆఫీసర్ ఉద్యోగాలు మాత్రమే కాదని, మరెన్నో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ప్రధానంగా టెక్నాలజీ ఆధారిత సేవలు పెరుగుతున్నాయని.. దీనికి అనుగుణంగా బ్యాంకుల్లో ఐటీ విభాగంలో కొలువులు లభిస్తున్నాయని పేర్కొన్నారు. అకడమిక్స్ పరంగా ఎకనామిక్స్, బ్యాంకింగ్, కామర్స్, అకౌంటెన్సీ, ఫైనాన్స్ మేనేజ్మెంట్, ఆడిటింగ్ నేపథ్యం ఉంటే సంప్రదాయ బ్యాంకు కొలువులకు సరితూగుతారని వివరించారు. ఇప్పుడు బ్యాంకులు అన్ని నేపథ్యాలు అభ్యర్థులను నియమించుకొని.. తమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇస్తున్నాయని చెప్పారు. గత కొన్నేళ్లుగా బ్యాంకులు నిర్వహిస్తున్న కార్యకలాపాలు, సేవల్లో సాంకేతికతను అమలు చేస్తున్నాయని, దీంతో గ్రాడ్యుయేట్లకు సైతం అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. ఐబీపీఎస్, ఎస్బీఐల క్లర్క్, ప్రొబేషనరీ ఆఫీసర్ పోస్టుల ఎంపిక ప్రక్రియలో ప్రిలిమ్స్, మెయిన్స వంటి దశలు ఉంటాయని.. ఆబ్జెక్టివ్ విధానంలో పరీక్షలు ఉంటాయని చెప్పారు. అప్టిట్యూడ్, ఇంగ్లిష్, జనరల్ నాలెడ్జ్, క్వాంటిటేటివ్ స్కిల్స్, లాజికల్ రీజనింగ్లలో అభ్యర్థుల సామర్థ్యాలను పరీక్షించే విధంగా ప్రశ్నలు అడుగుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ బీకామ్, బీబీఏ విద్యార్థులు, ఆ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం అతిథి దేవో భవ కార్యక్రమంలో భాగంగా మేనేజర్‌ని ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## వెంకటగిరిలోని శ్రీ వీరాంజనేయ స్వామి విగ్రహా పున: ప్రతిష్ట




**హైదరాబాద్, నవంబర్ 18 (జనస్వరం) :** వెంకటగిరిలోని అతి పురాతనమైన శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవాలయం పునర్నిర్మాణం సందర్భంగా వివిధ దేవి దేవత మూర్తులను పున ప్రతిష్టి మహోత్సవం శనివారం నుంచి 24.11.2023 శుక్రవారం వరకు, వివిధ కార్యక్రమాలను ప్రతి రోజు వేద పండితులచే నిర్వహించు పూజా కార్యక్రమంలో పుర ప్రతిష్టడం జరుగుతుందని అలాగే 204 చివరి రోజు నాడు దేవత మూర్తుల శాంతి కళ్యాణం ఇంకా విగ్రహ ప్రతిష్టాపకులు శ్రీ సాహిత్య గోపాలకృష్ణ ఇంకా వారి బృందం జరుపబడునని తెలియజేశారు. ఈ ఆలయ కార్య నిర్వహణ అధికారులు అధ్యక్షులు సుదర్శన్, నర్సింగరావు, శ్రీశైలం యాదవ్, వేణు శర్మ, సంతోష్ శర్మ ఇంకా వేద పండుతులు కార్యక్రమంలో హాజరవుతారని తెలియజేశారు.

# ఊర్మిళ నగర్ రోడ్డు వేయడానికి ఇంకా సమయం కావాలా?

- ఎమ్మెల్యే, మేయర్ ఇంటి ముందు రోడ్లు వేయడానికి కాంట్రాక్టర్లు దొరుకుతారు.. నిధులు మంజూరు అవుతాయి..
- నియోజకవర్గ కొండ ప్రాంతంలో మెట్లు, ర్యాంపులు అద్వాన స్థితిలో ఉన్నాయి.
- నియోజకవర్గ అభివృద్ధి శూన్యం.. అవినీతి అనకొండలా ఉంది
- పశ్చిమ నియోజకవర్గ జనసేన-టీడీపీ ఆధ్వర్యంలో "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది"



**విజయవాడ, నవంబర్ 18 :** జనసేన–టీడీపీల ఉమ్మడి సారథ్యంలో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో భాగంగా 43 వ డివిజన్‌లో హారికా రెస్టారెంట్, ఊర్మిళ నగర్ రోడ్డు, గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది.. డిజిటల్ క్యాంపైన్ స్థానిక అధ్యక్షులు జెల్లీ.రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జ్ నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ పాల్గొని రోడ్డు దుస్థితిని పరిశీలించారు. అనంతరం స్థానిక ప్రజలను మూడు సంవత్సరాలుగా ఈ రోడ్డు నిర్మాణం కాకపోవడం వలన జరుగుతున్న ప్రమాదాలు ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు నాయకులతో మాట్లాడుతూ ఈ ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైన్ల నిర్మాణం పూర్తి కావడం లేదని, ఆటోలు, బండ్లు తిరగబడుతున్నాయని, స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు ఉద్యోగస్తులు పనులకు వెళ్లేవారు నానాయాతన పడుతున్నారని, దుమ్మురేగి ఇళ్ళల్లోకి పడడం వలన శ్వాస తీసుకునే ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, రోజు ఇళ్లను మూడుసార్లు శుభ్రం చేసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లకు అభివృద్ధిపై దృష్టి లేదని, కేవలం అవినీతి, అక్రమ, నిర్మాణాల మీదనే నిరంతరం దృష్టి సారిస్తూ డబ్బులు దండుకుంటున్నారని, డబ్బులు ఇస్తే ఊర్మిళ నగర్ రోడ్డు ఒంపులు తిరిగిపోతుందని, గతంలో గుడ్ మార్నింగ్ సీఎం సార్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వినూత్న నిరసన తెలియజేసినందునే ఒక రోడ్డు పడిందని తెలిపారు. మూడు నెలల కిందట ఊర్మిళా రోడ్డుపై ధర్నాలు చేయడం వలన కాస్త పనులు జరుగుతున్నాయని, మరల జనసేన–టీడీపీలు నిరసన తెలియజేస్తున్నందునే కొద్దిపాటి పనులు సాగుతాయని ఆశాభావాన్ని ప్రజలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధ్యక్షులు జెల్లీ. రమేష్ డివిజన్ నాయకులు దుండి, కృష్ణ, శ్రీను, కాశీ యాదవ్‌లతో పాటు తిరుపతి అనూష, కురాకుల సురేష్, మల్లెపు విజయలక్ష్మి, కోరగంజి వెంకటరమణ, సోము గోవింద్, నల్లబిల్లి కనకరావు, సిగ్నంశెట్టి రాము గుప్తా, ఆకుల రవిశంకర్, రెడ్డిపల్లి గంగాధర్, ఎస్‌డీ.మోబినా, ముద్దాన స్టాలిన్ శంకర్, విజయ కుమారి, పాల.రజిని, కేఎస్ఎన్ మూర్తి, రాజా నాయుడు, టీడీపీ–జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## వ్యవసాయశాఖ మంత్రికి కరువుపై అవగాహన లేదు

- మంత్రులు, అధికారులు చేతగాని దద్దమ్మల్లా వ్యవహరిస్తున్నారు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**నంద్యాల నవంబర్ 18 :** రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఎప్పుడైనా పొలాలను పరిశీలించాడా, రైతులతో కలిసి మాట్లాడాడా అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ప్రశ్నించారు. ఆయనకు కరువుపై అవగాహన లేదని విమర్శించారు. నంద్యాలలో సిపిఐ కార్యదర్శి రామకృష్ణ శనివారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కరువుతో రైతులు అల్లడుతుంటే అధికారులు మంత్రులు పట్టించుకోకుండా నిద్రపోతున్నారని విమర్శించారు. శ్రీశైలం జలాశయంలో నీళ్లు లేవని, రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల ఎకరాల్లో పంట వేయలేదన్నారు. 440 మండలాల్లో కరువు ఉంటే కేవలం 103 మండలాలనే కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిందని ఆరోపించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలో ప్రజలు వలసలు పోతున్నారని, వలసలు నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కర్ణాటక ప్రభుత్వాన్ని చూసైనా మన రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలన్నారు. అక్కడి ప్రభుత్వం అక్టోబర్ నెలలోనే కరువు జిల్లాలు ప్రకటించి ఆ మేరకు కేంద్ర బంధాన్ని పర్యటింపజేసుకుందన్నారు. అసలు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చిందా, అది బహిర్గతం చేయాలని రామకృష్ణ డిమాండ్ చేశారు. రెవెన్యూశాఖ మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రిన్సిపల్ సెక్రటరీ వీరంతా ఏం చేస్తున్నారని ఆయన నిలదీశారు. వీటిపై ఈనెల 20, 21 తేదీల్లో విజయవాడలో 30 గంటల పాటు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ఎన్నికల సమయంలో అప్పర్ బ్రదర్ ప్రాజెక్టు చేపడతామని చెప్పి కేంద్రం 5300 కోట్లను మంజూరు చేసిందని, అప్పర్ భద్ర కడితే రాయలసీమకు చుక్క నీరు కూడా రాదన్నారు. నిన్న నూజివీడులో సీఎం జగన్ పట్టాలను పంపిణి చేశారని, అప్పట్లోనే సిపిఐ పార్టీ ఆ భూములను పోరాడి సాధించుకుందని, గతాన్ని జగన్ తెలుసుకోవాలని రామకృష్ణ హితవు పలికారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

## జయహొ జగన్ పాదయాత్రకు విశేష స్పందన..



**అన్నవరం, నవంబర్ 18 (జనస్వరం) :** రాబోయే ఎలక్షన్‌లో మళ్లీ జగన్ ప్రభుత్వం రావాలని దృఢ సంకల్పంతో జయహొ జగన్ యాత్ర చలో తిరుపతి వరకు 820 కిలోమీటర్లు 43 రోజులు పాదయాత్ర కొనసాగిస్తున్నట్లు విజయనగరం జిల్లా శాసన మండలి సభ్యులు ఇందుకూరి రఘురాజు తెలిపారు. 40 మందితో పాదయాత్ర ప్రారంభమవగా కాకినాడ జిల్లాలో తుని, పత్తిపాడు నియోజవ 11 వరోజుకు అన్నవరం చేరుకుంది. జగన్ పుట్టిన రోజున తిరుమలకు వెళ్లేలా పాదయాత్ర రూపొందించినట్లు వివరించారు. పాదయాత్రలో ఆయా గ్రామాల రైతులు, కార్మికులు, కార్యకర్తలు పాదయాత్రకు విశేషంగా ఆదరిస్తున్నట్లు వివరించారు.

## బొండా ఉమాను కలిసిన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సొంగ సంజయ్



**విజయవాడ, నవంబర్ 18 :** స్థానిక మొగల్రాజపురంలోని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావును ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన సొంగ సంజయ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బోండా ఉమా సంజయ్‌కు శాలువా కప్పి బొకే ఇచ్చి అభినందనలు తెలియజేశారు. అనంతరం బోండా ఉమా మాట్లాడుతూ – టీడీపీలో కష్టపడే వారికి ఎప్పుడూ సముచిత స్థానం ఇస్తామని, అధికారంలో ఉన్నప్పుడు కూడా బడుగు బలహీన వర్గాల వారికి ఉన్నత పదవులు ఇచ్చిన ఘనత టీడీపీదేనని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎస్సీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు పరచామని, ఎస్సీ సబ్సిడీ లోన్లు గాని విదేశీ విద్యా దీవెన ఎస్సీల్లో ఉన్నత విద్య కోసం విదేశాలకు పంపడం గాని ఎస్సీలకు ఉపాధి అవకాశాలు గాని కల్పించినటువంటి ఘనత టీడీపీది అని తెలిపారు. రాబోయే ఎన్నికలలో టీడీపీ – జనసేన పార్టీల కూటమికి ఎస్సీల మద్దతు పలకడంలో సంజయ్ కృషి చేయాలని, సెంట్రల్ నియోజకవర్గంలోనే కాక విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఎస్సీల అందరినీ ఐక్యం చేసి కూటమి విజయానికి దోహదపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్క సాయిరాం గౌడ్, గద్దం రాజు, చల్లగాలి డేవిడ్, మొత్రపు బెనర్జీ, తదితరులు పాల్గొన్నారు.

## గుంతలాంధ్రప్రదేశ్‌కు దారేది..!



- రోడ్ల పరిస్థితిపై చర్చకు సిద్ధమా... సవాల్...
- టీడీపీ-జనసేన ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ...

**నంద్యాల, నవంబర్ 18 :** రహదారుల దుస్థితి చూస్తుంటే ఏమున్నది గర్వకారణం అనే విధంగా రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని, జిల్లాలో రహదారులు రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి పట్టణంలో కూడా నడవడానికి వీలు లేని పరిస్థితుల్లో ఉన్న రోడ్లపై చర్చించేందుకు సిద్ధమా అంటూ టీడీపీ – జనసేన నాయకులు సవాళ్లు విసిరారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, జనసేన నంద్యాల జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ ఎడవల్లి విశ్వనాథ్ ఆధ్వర్యంలో రోడ్ల దుస్థితిపై శనివారం రాష్ట్ర టీడీపీ ఆదేశాల మేరకు 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' అనే కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కార్యచరణలో భాగంగా నంద్యాల నుండి కానాల వెళ్లే రహదారులు గుంతమయంగా మారడంతో మేము అభివృద్ధి చేసామంటూ ప్రగల్బాలు పలుకుతున్న వైసీపీ నాయకులు ఎక్కడ వేశారో చెప్పాలని టీడీపీ జనసేన నాయకులు విమర్శించారు. పట్టణంలోని సంజీవ నగర్, శ్రీనివాస్ సెంటర, నూనెపల్లె, బొమ్మల సత్రం వైఎస్సార్ నగర్, ఎన్జీవోస్ కాలనీ, తదితర ప్రాంతాల్లో చిన్నపాటి వర్షానికి రోడ్లమీద నీరు చేరి ప్రజలు నడవటానికి కూడా ఇబ్బందులు పడుతున్న సందర్భాల్లో ఉన్నాయన్నారు. ఈ బహిరంగ చర్చకు ఎవరు వచ్చినా సిద్ధమే అంటూ సవాల్ విసిరారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పట్టణంలో జరిగిన అభివృద్ధి తప్ప ఎక్కడ అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. మున్సిపాలిటీ రోడ్లన్నీ గుంతల మయమయ్యా అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖాలీల్ మహ్మద్, మండల కన్వీనర్ గురునాథ్ రెడ్డి, ముడియం కొండా రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున, జనసేన నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ యడవల్లి విశ్వనాథ్, పిడికల సుధాకర్, సందీప్, పిచ్చికె రాజు, ఆకుల మల్లేష్, చందు, సుధారం బ్రదర్స్, వార్డ్ ఇంఛార్జిలు, గ్రామ నాయకులు టీడీపీ, జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**చింతపల్లి నవంబర్ 18 (జనస్వరం) :** చింతపల్లి, పాడేరు ప్రధాన రహదారిలోని వంగసార వంతెన వద్ద గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని వంగసార ప్రధాన రహదారి వంతెన వద్ద తెల్లవారుజామున పర్యటక ప్రాంతాన్ని తిలకించేందుకు స్కూటీ పై ప్రయాణిస్తున్న యువకుడు వాహనం అదుపు తప్పడంతో వంతెన డివైడర్ ను ఢీకొట్టి రహదారిపై పడడంతో తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు చింతపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై అరుణ్ కిరణ్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఎస్సై అందించిన వివరాల ప్రకారం నర్సీపట్నం మండలం జోగినాధుని పాలెం గ్రామానికి చెందిన కొల్లి తరుణ్ కుమార్ 19 గా గుర్తించడం జరిగిందన్నారు. మృతదేహాన్ని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయ్యప్ప



మాల ధారణలో ఉన్న తరుణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని అన్నారు. ప్రమాదం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామని, మృతదేహానికి పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ఎస్ఐ అరుణ్ కిరణ్ తెలిపారు.

## మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**పెదకాకాని నవంబర్ 18 (జనస్వరం) :** మండల కేంద్రమైన పెదకాకానిలోని మల్లేశ్వర స్వామి వారిని శనివారము మ గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాల కృష్ణారావు దంపతులు దేవస్థానమునకు విచ్చేశారు. ఆలయ అధికారులు, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివ శంకరరావు, పాలకమండలి సభ్యులు గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద మంత్రోచ్ఛారణల నడుమ మేళతాళములతో సాదర స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షణ అనంతరం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు ప్రత్యేక అభిషేకం, కుంకుమ పూజలలో గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు పాల్గొన్నారు. ఆలయ అర్చకస్వాములు, వేదపండితుల వేద ఆశీర్వచనము అనంతరం గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దంపతులకు శ్రీస్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి శ్రీ స్వామి వారి ప్రసాదములను ఆలయ సిబ్బంది, పాలకమండలి ఛైర్మన్, సభ్యులు అందజేసినారు.

## జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- జనసేన పార్టీ నకరికల్లు మండలాధ్యక్షులు సయ్యద్ నాగుర్ వలి



**నకరికల్లు, నవంబర్ 19 :** జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నకరికల్లు మండలాధ్యక్షులు సయ్యద్ నాగుర్ వలి కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం 7 గంటలకు మండలంలోని గుండ్లవల్లి గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తెనపల్లి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జ్ కన్నాలక్ష్మినారాయణ, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, ఉమ్మడి గుంటూరుజిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు హాజరు కానున్నట్లు తెలిపారు. మండలంలోని జనసేన పార్టీ నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు, టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు భారీగా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## విజయవాడ తూర్పులో "గుంతల అంధ్రప్రదేశ్‌కు దారేది..!"



**విజయావాడ, నవంబర్ 18 :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వర ఆదేశాల మేరకు సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ–జనసేనల ఉమ్మడి సారథ్యంలో, గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది..! గుంతల రోడ్లతో ఎన్నాళ్ళు మనకు ఈ పాట్లు? అంటూ బీఆర్టీఎస్ రోడ్డు చైతన్య స్కూల్ ఎదురు, నిరసన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీకృష్ణ మాట్లాడుతూ – సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన పార్టీల నాయకులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న రోడ్ల దుస్థితి గురించి వివరిస్తూ ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో వేసిన రోడ్లే తప్ప ఈ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్లు కాదు కదా కనీసం ఒక్క గుంత కూడా పోర్చ లేదని ఈ సెంట్రల్ నియోజకవర్గంలో రోడ్లు బాగోక మహిళలు వృద్ధులు చిన్నపిల్లలు వాహనాల మీద వెళ్లేటప్పుడు వారి నడుములు విరకొట్టుకుంటున్నటువంటి దుస్థితి నెలకొందని, టీడీపీ 5 ఏళ్లల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్ల కోసం రూ.3,160.38 ఖర్చు చేశారని ప్రచురించింది. అదే వైసీపీ రూ.4,492.99 కోట్లు వ్యయం చేసిందని సాక్షిలో తప్పుడు కథనాలు ప్రచురించి ప్రజలను మోసం చేసారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ నడిబొడ్డున ఒక పాఠశాల ఎదురుగుండా రోడ్లు మీద ఏర్పడిన గుంటలతో వాహనదారుల ఇబ్బందులు పడుతున్నారని రాత్రి సమయంలో అయితే ద్విచక్ర వాహనాల మీద వెళ్లేవారు యాక్సిడెంట్లకు గురై హాస్పిటల్ పాలవుతున్నారని తక్షణమే ఈ దుస్థితిని గుర్తించి రోడ్లు వేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతాయని తెలియజేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు మాట్లాడుతూ టీడీపీ హయాంలో వేసిన రోడ్లు తప్ప ఈ ప్రభుత్వంలో రోడ్లు కాదుకాదా కనీసం గుంతలు పూడ్చిన పరిస్థితి లేదని, రోజు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, గర్భిణుల పరిస్థితి అయితే దారుణమని, పక్క రాష్ట్రాల వాళ్లు మనమీద జోకులు వేసే పరిస్థితికి వచ్చారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ రోడ్లు బాగు చేయాలని, గుంటలన్నీ పుడ్చాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ భానుసింగ్, పైడి శ్రీను, తొట్టెంపూడి ఉదయ్ శంకర్, దెందుకూరి మురళీకృష్ణం రాజు, కొండపల్లి రూప్ కుమార్, పడమటి రామకృష్ణ, ఆలా తారక రామారావు, చలమలశెట్టి శ్రీనివాస్, రాణి, శ్రీనివాస్ సింగ్, చలం శ్రీను, జనసేన నాయకులు ప్రసాద్, నగర ఉపాధ్యక్షులు కామెళ్ళ సోమనాదం నగర ప్రధాన కార్యదర్శి దాకమర్రి నాగేష్ 27 డివిజన్ అధ్యక్షులు దాసరి నాగరాజు జనసేన నాయకులు కృష్ణ ప్రసాద్ శ్యాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీకి పూర్వ వైభవం తెస్తాం

చంద్రబాబు సీఎంగా చేయటమే మా ధ్యేయం



**నంద్యాల, నవంబర్ 18 :** టీడీపీకి పూర్వై వం తెచ్చి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును తిరిగి ముఖ్య మంత్రిగా చేయటమే మా ప్రధాన కర్తవ్యం అని అందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. శనివారం టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో వైసిపి పార్టీ చేస్తున్న అకృత్యాలను అరాచకాలను నారా లోకేష్‌కు వివరించారు. ఇటీవల బనగానపల్లెలో పోలీసులు ఒక కార్యకర్తను రోడ్డు వెంబడి కొట్టుకుంటూ పోయిన సంఘటన కూడా నారా లోకేష్‌కు వివరించారు. రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం ఉందన్నారు. టిడిపి జనసేన కార్యకర్తలతో రాష్ట్రంలో పార్టీ గెలుపొందడం ఖాయంగా కనిపిస్తుంద"న్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైసిపి ప్రభుత్వం ప్రజలపై చేసిన దోపిడీని దురాగ తాలను ఎండగట్టేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు 10 రూపాయలు ఇచ్చి వారి నుంచి వంద రూపాయలు దోపిడీ తీసి ఇలాంటి ముఖ్యమంత్రి ప్రజలకు అవసరమా అని ప్రతి ప్రతి సభలోనూ తెలుపుతున్నామన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ అపూర్వ స్వాగతం లభిస్తుందని బాబు గ్యారెంటీ పథకంలో ప్రజల్లోకి తీసుకెళుతున్నామని తెలిపారు.

## అన్నవరం ఈవోగా కె.రామచంద్రమోహన్



**అన్నవరం, నవంబర్ 18 (జనస్వరం) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారా యణ స్వామి వారి దేవస్థానం ఈవోగా కే రామచంద్రమోహన్ శనివారం ఉదయం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఆలయ అధికారులు కే.రామ చంద్ర మోహన్ దంపతులకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారి దర్శనా నంతరం వేద పండితులచే వేద ఆశీర్వ చనం పొందారు. ఈ సందర్భంగా పలు విభాగాలను సందర్శించి అధికారుల నుండి వివరాలు సేకరించారు.

# అన్నదాతల అభ్యున్నతి మరచి నడ్డి విరిచిన వైసీపీ ప్రభుత్వం

- నాటి అభివృద్ధి నేటి అక్కరకు వస్తున్న ఫలాలు
- ప్రభుత్వమే మద్యం విక్రయించే రాష్ట్రం మనదే
- సీఎం ఖజానా నింపుకోవడానికే అక్రమ వ్యాపారాలు
- మన పల్లెకు మన ఏలూరి సభలో ఎమ్మెల్యే ఏలూరి
- చింతపల్లిపాడు నాయుడమ్మ చెరువు సందర్శన
- పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి



**పర్చూరు, నవంబర్ 18 (జనస్వరం) :** అన్నదాతల అభ్యున్నతిని విస్మరించి, నడ్డి విరిచిన వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. అమలు కాని హామీలతో మాయమాటలతో పెద్దలు, విజ్ఞాన వంతులు, యువకులను మోసం చేశారని, అందరి ఆగ్రహానికి జగన్ గురికాక తప్పదని హెచ్చరించారు.పర్చూరు నియోజకవర్గ పరిధిలోని, యద్దనపూడి మండలం చింతపల్లిపాడు లో, మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ, పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చిన వ్యక్తి, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను అణగ తొక్కుతూ, రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నతిని తన అక్రమ కేసులకు తాకట్టు పెట్టాడన్నారు. పోలీసు వ్యవస్థ ను అడ్డం పెట్టుకొని, ప్రజలపై పెత్తనం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ఆగ్రహంలో జగన్ కొట్టుకుపోవడం ఖాయమన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని, బాబు ఆంధ్రప్రదేశ్ ఆశా కిరణం అన్నారు. చంద్రబాబు వేసిన నాటి ఫలాలు, నేడు అక్కరకు వస్తున్నాయన్నారు. నీరు చెట్టు ద్వారా, రాష్ట్రవ్యాప్తంగా అనేక చెరువులను, పునరుద్ధరించామని, ప్రస్తుతం అనావృష్టి కాలంలో, ఆ చెరువులే రైతులకు వరంగా మారాయన్నారు. నాలుగున్నర ఏళ్ల కాలంలో ఏ ఒక్క అభివృద్ధి చేయకపోగా, చేసిన అభివృద్ధిపై రాజకీయ అక్కసు, అవినీతి అంటగడుతూ కాలం వెళ్ళదీస్తున్నారన్నారు. నాటి అభివృద్ధి ప్రజలందరికీ తెలుసని, నేడు అభివృద్ధి ఊసే లేదన్నారు. అభివృద్ధి చేయని వారికి రాజకీయ సమాధి తథ్యమన్నారు. చదువుకున్న యువతకి ఉద్యోగం ఉపాధి అవకాశాలు లేకుండా, చేసిన ఘనత ఈ ముఖ్యమంత్రికే చెల్లుతుందన్నారు. ఈ రాష్ట్రానికి జగన్ మోహన్ రెడ్డి తీవ్రమైన అన్యాయం చేశాడని, మీ గుండెల మీద చేయి వేసి ఆలోచించండని, ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత, మొదటి సంతకం మద్యపాన నిషేధం అమలు చేస్తానని, మందు వ్యాపారంలోకి ప్రభుత్వాన్ని దించాడన్నారు. మన దేశంలో ప్రభుత్వం ద్వారా, మద్యం విక్రయించేది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మాత్రమే అన్నారు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా, గత ఆరు నెలలుగా ఒక చుక్క నీరు కూడా వదలలేదని, ఈ ముఖ్యమంత్రి పబ్జీ ఆడుతుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి నీటిని తీసుకెళుతున్నాడన్నారు. ఒక పేద కుటుంబం నుంచి, ఉన్నత విద్యావంతుడు కావాలంటే ఎంతో కష్టమని, అలాంటి కుటుంబం నుంచి వచ్చిన, దళిత డాక్టర్ సుధాకర్ మాస్క్ అడిగితే, ఆయనను వేధింపులకు గురి చేసి, పిచ్చివాడిగా ముద్ర వేసింది, ఈ రాక్షస ప్రభుత్వం అన్నారు. పెద్దమ్మలు, చిన్నమ్మలు, యువత, పండు ముసలమ్మలు స్వచ్ఛందంగా సంఘీభావం తెలియజేయడం కోసం, ఇక్కడికి రావడం నా అదృష్టమని, మీ అందరి ఆశీస్సులు నాకు శ్రీరామరక్ష అన్నారు. 2014 లో మన ప్రమేయం లేకుండా, రాష్ట్రాన్ని విభజించారన్నారు. అప్పుడు ప్రజలు విజ్ఞతతో మనకు అధికారం ఇచ్చారని, చంద్రబాబు నాయుడు అపారమైన అనుభవంతో, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని ధ్వంసం చేసిందన్నారు. మళ్ళీ చంద్రబాబుతోనే రాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యమని, ప్రజలందరూ ముక్తకంఠంతో పేర్కొంటున్నారన్నారు. నాడు 23 లక్షల మంది రైతులకి, 27వేల కోట్ల రూపాయలతో, రైతు రుణమాఫీ చేసిన ఘనత, తెలుగుదేశం పార్టీదే అన్నారు. నాయుడమ్మ చెరువుకు లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. మూడు రోజుల పాటు వరద వచ్చినా, నీరు స్టోరేజ్ అయ్యేవిధంగా, నిపుణులతో మాట్లాడి నూతన నిర్మాణాన్ని సాగిస్తామన్నారు.

– రైతుల కోసం పనిచేస్తాం.. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందన్నారు. రైతుల గురించి ఆలోచించే సమయం, తీరిక ఈ ముఖ్యమంత్రికి లేదని, ఎందుకంటే ఇసుక, మట్టి, మద్యం, తదితర వాటిపై,వచ్చే డబ్బులు లెక్క పెట్టడానికే సమయం సరి పోదని ఎద్దేవా చేశారు. నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో, అభివృద్ధి కుంటుపడిన విషయాలు, జరిగిన నష్టాలు, విధ్వంసాలు, అలాగే 2014 నుండి 2019 వరకు, మనం చేసిన అభివృద్ధిని గురించి వివరించడం కోసమే, మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. చింతపల్లి పాడు సమగ్రాభివృద్దే నా లక్ష్యం అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో గ్రామంలో మంచినీటి సమస్యతో పాటు, రైతులకు లింకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు, చర్యలు తీసుకుంటానన్నారు. నాయుడమ్మ చెరువు ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకునేందుకు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి, వ్యవసాయానికి తోడ్పాటునందిస్తానన్నారు.

– అపూర్వ స్పందన.. గ్రామంలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. ప్రజలు అడుగడుగునా స్వాగతం పలుకుతూ వెంట నడిచారు. తొలుత గ్రామంలో నీరు చెట్టు ద్వారా అభివృద్ధి చేసిన, నాయుడమ్మ చెరువును పరిశీలించారు. అనంతరం మిర్చి, జ్యూట్, బార్లీ పంటలను పరిశీలించి, రైతాంగానికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రంగయ్య, పొద వీరయ్య, నారాయణ స్వామి, అంకమ్మ చౌదరి, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, సుధాకర్, పవన్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటానికి సిద్ధం



**పెదకాకాని నవంబర్ (జనస్వరం) :** అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8వ తేదీ నుండి జరిగే రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మెలో పెదకాకాని మండలంలోని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ పిలుపునిచ్చారు. పెదకాకాని సిఐటియు కార్యాలయంలో పి. కనకవల్లి అధ్యక్షతన జరిగిన అంగన్వాడీల మండల విస్తృత సమావేశంలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ కంటే అదనంగా జీతాలు ఇస్తానని అంగన్వాడీలను నమ్మబలికి ఓట్లు వేయించుకొని ఇప్పుడు తెలంగాణలోని అంగన్వాడీల కంటే ఆంధ్రప్రదేశ్లో తక్కువ జీతాలు చెల్లిస్తున్నదని అన్నారు. అంగన్వాడీలకు గ్రాట్యూటీ చట్టం ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పినా రాష్ట్ర ప్రభుత్వం దాన్ని అమలు చేయడం లేదన్నారు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ రద్దు చేశారని దళితులుగా ఉన్న అంగన్వాడీలకు 200 యూనిట్ల లోపు కరెంటు గతంలో ఉచితంగా ఇచ్చే సౌకర్యాన్ని కూడా నిలిపివేశారన్నారు. సెంటర్ల నిర్వహణలో రోజువారి అంగన్వాడీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని నెల నెల బిల్లులు, సెంటర్ అద్దెలు తదితర మొత్తాలు చెల్లించకపోవడంతో అంగన్వాడీలు తమ జీతాల నుంచి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టాల్సి వస్తున్నదని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కరించమని అంగన్వాడీలు ఆందోళనలు చేస్తున్న సందర్భంలో గతంలో ఏనాడు లేని విధంగా అంగన్వాడీలపై తీవ్ర నిర్బంధాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఉద్యోగులతో స్నేహపూర్వక సంబంధాలు తమ ప్రభుత్వం కలిగి ఉంటుందని వైసీపీ ఇచ్చిన వాగ్దానానికి ఇది పూర్తి వ్యతిరేకంగా ఉన్నదన్నారు. అంగన్వాడీలు గత ఏడాది కాలంగా పలు రూపాల్లో పోరాటాలు చేసిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టైనా లేదని ప్రభుత్వం వైపు నుండి సమస్యల పరిష్కారానికి కనీస స్పందన కరువైందన్నారు ఈ నేపథ్యంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారం, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని అంగన్వాడీ కేంద్రం పిల్లలకు యూనిఫారం వారి తల్లులకు అమ్మ ఒడి తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ డిసెంబర్ 8 నుండి జరిగే సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు కార్మిక ఉద్యోగ సంఘాలు స్వచ్ఛంద సంస్థలు ప్రజాతంత్ర వాదులందరూ మద్దతు ఇచ్చి పోరాటం విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కోరారు సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిని తీవ్రంగా ఖండించారు. మండలంలోని అన్ని సంఘాల కార్మికులు ఉద్యోగులు అంగన్వాడీల పోరాటానికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు సమ్మెకు మద్దతు కోరుతూ మండలంలోని వివిధ సెక్షన్ల ప్రజానీకానికి వినతి పత్రాలు ఇవ్వాలని సమ్మెకు సన్నాహంగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని మండల కేంద్రంలో సమ్మె శిబిరం ఏర్పాటు చేయాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో షబానా, తిరుమల, వెంకటేశ్వరమ్మ, నీరజ, అమిరే ప్రభావతి, ధనశ్రీ పావని తదితరులు ప్రసంగించారు.

## గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీలు




**గుడివాడ, నవంబర్ 18 (జనస్వరం) :** వార్షిక తనిఖీలలో భాగంగా గుడివాడ సబ్ డివిజన్లోని గుడ్ల వల్లేరు, గుడివాడ తాలూకా పోలీస్ స్టేషన్లను ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. శనివారం డి.ఐ.జి అశోక్ కుమార్ గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్లో తనిఖీ నిర్వహించిన అనం తరం గుడివాడలోని తాలూకా పోలీస్ స్టేషన్లో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గుడివాడలో పెద్దగా నేర చరిత్ర కనిపించలేదని, మోటూరు లాంటి కొన్ని సమస్యాత్మక గ్రామాలలో ఎటువంటి సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. గుడివాడలో సీఎం జగన్ చేతుల మీదుగా ప్రారంభించిన జగనన్న కాలనీ లో ప్రజలు నివాసం ఉంటున్నారని, అక్కడ ఎటువంటి అసాంఘిక చర్యలు, గొడవలు జరగకుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. గుడివాడతోపాటు పరిసర ప్రాంతాలలో గంజాయి, గుట్కా అమ్మకాలు పెద్దగా లేవని, ఈ ఏడాది రెండు కేసులు మాత్రమే నమోదు అయ్యా యని, ఏలూరు రేంజ్ పరిధిలో గంజాయి అమ్మకం దారులపై ఎన్నో కేసులు నమోదు చేశామని డిఐజి అశోక్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్పీ పి జాషువా, గుడివాడ డిఎస్పి శ్రీకాంత్, తాలూకా స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏసుబాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



**హైదరాబాద్, నవంబర్ 18 (జనస్వరం) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో సీనియర్ నాయకులు సురేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సమక్షంలో కండువా కప్పుకొని పార్టీలో చేరారు. మనోజ్, కునాల్ వారి గ్రూప్ సభ్యులు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్ సురేంద్ర యాదవ్, శ్రీశైలం యాదవ్, అఫ్జల్ ఖాన్, జవీద్, లక్ష్మణ్, వారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## తిరుపతి శాఖ అధ్యక్షుడిగా డాక్టర్ జనార్ధన్ ఎన్నిక



**రేణిగుంట, నవంబర్ 18 (జనస్వరం) :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖ అధ్యక్షుడిగా డాక్టర్, జనార్ధన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరుపతిలో అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా వెంకటరమణ, కోశాధికారిగా కృష్ణ కాంత్, 6 మంది ఉపాధ్యక్షులుగా, ఆరు మంది సంయుక్త కార్యదర్శులు, 12 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అందరికీ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శ్రీహరిరావు నియామకపత్రాన్ని అందజేశారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**పాయకరావుపేట, నవంబరు 18 (జనస్వరం) :** ఎస్ రాయవరం మండలం, ధర్మవరం–అగ్రహారం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో గ్రామానికి చెందిన జోగ రమణ ఇళ్లు అగ్నికి ఆహుతైన సంగతి తెలిసిందే. ఈ అగ్ని ప్రమాదంలో నిరుపేద అయిన జోగ రమణ కుటుంబం సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. ఈ విషయం తెలుసుకొని మిత్రుడు వైబోయిన కృష్ణ దుర్గ తాను, తన మిత్రుల ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం కింద ఐదు వేలు రూపాయలు కలెక్ట్ చేశారు. వీరు వసూలు చేసిన అమౌంట్ ను శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి శనివారం అందజేశారు. ఆ కుంటుంబం యొక్క పరిస్థితులను చూసి, శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ సహాయనిధి నుంచి ఐదు వేలు రూపాయలు తీసి మొత్తంగా ఆ బాధిత కుటుంబానికి పది వేలు రూపాయలు, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు నేమాల కృష్ణ, వైబోయిన నాగు తదితరులు పాల్గున్నారు.

## కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎస్సీ సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేయాలి



**చీరాల, నవంబర్ 18 (జనస్వరం) :** కేంద్ర ప్రభుత్వం అంద జేస్తున్న 27 సంక్షేమ పథకాల ను, రాష్ట్రంలో పునరుద్ధరించి, అమలు చేయాలని, అసెంబ్లీ శీతాకాల సమావేశాలలో, ప్రభు త్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి సహకారం అందజే యాలని, ఎమ్మెల్యే బలరామ్ కు, బిజెపి చీరాలనేతలు విజ్ఞప్తి చేశారు.(భారతీయ జనతా పార్టీ ఎస్సీమోర్చా చీరాల వారి ఆధ్వ ర్యంలో, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తిని కలసి, బిజెపి నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజె పి నేతలు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఎస్సీలకు అందజే స్తున్న, 27 ప్రభుత్వ పథకాలను, రాష్ట్ర ప్రభుత్వం అమలు చెయ్యని కారణంగా, ఈ రాష్ట్రంలో యస్సీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ శీతా కాల సమావేశాలలో, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 27 పథకాలను,ఈ రాష్ట్రంలో పునరుద్ధరించి, అమలు చేయాలని, ఈవిషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, ఎమ్మెల్యే బలరామ్‌ని కోరారు. కార్యక్ర మంలో భారతీయ జనతా పార్టీ చీరాల అసెంబ్లీ కన్వీనర్ అరవ పల్లి కుమార్, యస్సీమోర్చా బాపట్ల పార్లమెంటు మాజీ కన్వీనర్ మేడికొండ భరణీరావు, జిల్లా యస్సీ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు కాకుమాను సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు శంకరశెట్టి నాగేశ్వరరావు, యువ మోర్చా జిల్లా నాయకులు మనోహర్ రెడ్డి, జిల్లా యువమోర్చా అధ్యక్షులు నాసినమణి, జిల్లా కార్యదర్శి తడవర్తి చంద్ర, ముమ్వల శ్రీ రామచంద్రరావు, బీజేపీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీరాల ప్రజలు.. మీ రాక కోసం ఎదురుచూస్తున్నారయ్యా


- సంచార జాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు, వైసిపి యువనేత కత్తుల వెంకట దుర్గారావు
- వెంకటేష్‌ను పరామర్శించిన వైసీపీ నేతలు, సంచార జాతుల సంఘ పెద్దలు



**చీరాల, నవంబర్ 17 (జనస్వరం) :** రోడ్డు ప్రమాదంలో మీరు గాయాల పాలయ్యారని తెలిసి, చీరాల ప్రజలు తల్లడిల్లి పోయారయ్యా, బాగానే ఉందని, చికిత్స పొందుతున్నారని, తెలిసి ఊరట పొందినా, తమరి రాక కోసం వేయికళ్లతో చీరాల ప్రజలందరూ ఎదురు చూస్తున్నారయ్యా.. అని, వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ వెంకటేష్‌కు, సంచార జాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు, వైసీపీ యువ నేత తెలిపారు. రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై, సర్జరీ చేయించుకుని, వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటున్న, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్‌ని, చీరాల నేతలు, హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని, వారి నివాసంవద్ద కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకొని, ప్రజాసేవలో నిమగ్నం కావాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. వైసిపి ఇంచార్జి వెంకటేష్‌ని పరామర్శించిన వారిలో, సంచారజాతుల బాపట్ల జిల్లా అధ్యక్షులు, వైసిపి యువ నేత కత్తుల వెంకట దుర్గారావు, సంచార జాతుల సంఘ నాయకులు పి.శ్రీను, పి.వెంకట్రావు, కె. కోటేశ్వరరావు, పి.లక్ష్మీ, జె.వెంకయ్య, జె.కలగమ్మ, సి.కిషోర్, వి. సుబ్బయ్య, తదితర సంచార జాతుల సంఘ నాయకులు, రామకృష్ణాపురం బండ పాలెం గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## అవినీతి అక్రమాలకు అధికారులను వారదులుగా వాడుకుంటున్న జగన్ ప్రభుత్వం

**నరసింహ యాదవ్**



రేణిగుంట, నవంబర్ 18 (జనస్వరం) : అధికారులను అడ్డం పెట్టుకుని జగన్ రెడ్డి కొనసాగిస్తున్న అవినీతి అక్రమాలపై తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాజీ మంత్రి పరస రత్నం, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి సుధీర్ రెడ్డి, గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ సునీల్ వెంకటగిరి నియోజకవర్గ ఇన్చార్జి కురుగుండ్ల రామకృష్ణ, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ, తదితర నాయకులతో కలిసి తిరుపతి జిల్లా కలెక్టర్ జగన్ రెడ్డి అక్రమ అవినీతి పాలన పై వినతి పత్రం సమర్పించారు. అక్రమాలు చేస్తున్న భూగర్భ గనుల స్థలాల వివరాలను ఫోటోలు తో సహా దొడ్డి దారిన సంపాదించిన అక్రమ వివరాలను వినతి పత్రాలు ద్వారా అందజేసి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. తదుపరి మీడియా పత్రికల సమావేశంలో మాట్లాడుతూ జగన్ రెడ్డి అక్రమ సంపాదన అంతు పొంతూలేకుండా యదేచ్ఛగా ప్రజాధనాన్ని దోచుకుంటున్న తీరును ఖండిస్తూ ఇప్పుడే మేము కలెక్టర్ వారిని సంప్రదించి వారి భూభాగోతాల అన్నిటిని సమర్పించాము వారు కూడా సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు మేము ఈరోజు నుంచి 15 రోజుల వరకు ఈ వినతి పత్రం మీద కలెక్టర్ తగిన చర్యలు తీసుకోకపోతే న్యాయస్థానాల ద్వారా హైకోర్టుకు వెళ్లి జగన్ రెడ్డి ప్రభుత్వం పై తగి చర్యలు తీసుకునవలసిందిగా సిబిఐ ఎంక్వయిరీ కూడా కోరుతామని అలా జరగని పక్షంలో ప్రజా వేదికలో పాల్గొని అవినీతిని ఎండగడతామనితెలియ చేశారు అలాగే నరసింహ యాదవ్, సుధీర్, కురుగొండ్ల వెంకటరమణ, సునీల్ సుగుణమ్మ, మీడియాతో మాట్లాడుతూ మొదటి నుంచి కూడా ఓట్ల వెరిఫికేషన్ జరుపుతున్నామని అందులో ఏవైనా తప్పులు సర్దుబాట్లు ఉంటే మీరు మాకు తెలియజేస్తే వాటిని తొలగింపులు, మార్పులు చేపడతామని హామీ ఇచ్చిన కలెక్టరు మరియు జిల్లా ఎన్నికల అధికారి రోజు వరకు కూడా మేము ఇప్పటికే కొన్నిసార్లు వినతిపత్రం ద్వారా దొంగ ఓటర్ల తెలియపరిచి వీటన్నిటిని తొలగించమని కోరినా కూడా ఈనెల 27వ తారీఖు నాడు ఓటరు జాబితా విడుదల చేసిన దానిలో ఇంతవరకు మేము కనబరిచిన దొంగ ఓట్లు వివరాలను కానీ చనిపోయిన ఓటర్లను గాని ఎక్కడ కూడా ఈ తిరుపతి పార్లమెంటు పరిధిలో ఒక నియోజకవర్గంలో కూడా ఒక ఓటరును కూడా డిలీట్ చేయలేదు మేము ఇన్ని రోజులు ఎంక్వయిరీ చేసి ఓటర్ లిస్టు కలెక్టర్ సమర్పించినందుకు ఏమాత్రం విలువ లేకుండా పోయింది కావున జిల్లా ఎన్నికల అధికారి ఇకనైనా తగు చర్యలు తీసుకొని ప్రతి నియోజకవర్గంలో కూడా ఈ దొంగ ఓటర్ల జాబితాను మార్పులు చేర్పులు విషయంలో కూడా తగిన శ్రద్ధ తీసుకొని అధికారులకు ఆదేశాలు జారీ చేసి నూతన ఓటర్ లిస్ట్ ఎన్నికలలోపు తయారు చేయవలసిందిగా కోరుతున్నామని విలేఖరులకు తెలిపారు.

## అంబేద్కర్ సేవాసంఘం ఆర్థిక సాయం



**ఉప్పలగుప్తం, నవంబర్ 18 (జనస్వరం) :** ఉప్పలగుప్తం మండలం గొల్ల విల్లి గ్రామపంచాయతీ పరిధి వాడపల్లి అంబేద్కర్ నగర్ చెందిన కందే పల్లి దుర్గారావు ఇటీవల అకారణ మృతి చెందారు ఆ కుటుంబానికి అంబేద్కర్ సేవ సంఘం వారి ఆర్థిక సాయం 14200 చేసి ఆ కుటుంబం ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో బడుగు గణేష్, గుత్తాల సుభాష్ చంద్రబోస్, ధోనిపాటి రమణ, నాగవ రపు అర్జున్ రావు, దేవరపల్లి నాగరాజు, ముడకల ప్రసాద్, ముల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# చేతకాని ప్రభుత్వం, చేతకాని వ్యవస్థ : యుగంధర్ పొన్న




**గంగాధర్ నెల్లూరు, నవంబర్ 18 (జనస్వరం) :** వెదురు కుప్పం, ఎస్ఆర్ పురం మండలాల్లో జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు రోడ్ల దుస్థితిపై జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఆధ్వర్యంలో జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేతకాని ప్రభుత్వం, చేతకాని వ్యవస్థ నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవస్థలో ఉప ముఖ్యమంత్రి అసమర్థుడని, ఇందులో సమర్థుడని ముఖ్యమంత్రి మేకపోతు గాంబీర్యం ప్రదర్శిస్తున్నారని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, అందులోనూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో చివరికి రోడ్డు కూడా వేయలేని దయనీయ పరిస్థితి నెలకొని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదీ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ దుస్థితని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమాన్ని వెదురుకుప్ప మండలంలో జిటి కండ్రిగ, వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ ముందు, మొరవ మెయిన్ రోడ్డు, దేవర గుడిపల్లి జగనన్న కాలనీ మెయిన్ రోడ్, దేవళంపేట మెయిన్ రోడ్డు. ఎస్ఆర్ పురం మండలంలో డీకే మర్రిపల్లి, కటిక పల్లి, పిల్లి గుండ్లపల్లి, పిల్లి గుండ్లపల్లి గ్రానైట్ ఫ్యాక్టరీ రోడ్డు, మంగుంట మెయిన్ రోడ్డు, పుల్లూరు రోడ్ల వద్ద నిరసన నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం మండల అధ్యక్షులు పురుషోత్తం, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు సతీష్, మండల కార్యదర్శి బెనర్జీ, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, కార్వేటినగరం టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు, ఎస్ఆర్ పురం మండల ఉపాధ్యక్షులు చార్లెస్, మండల ప్రధాన కార్యదర్శి అవినాష్, వెదురుకుప్పం మండల టిడిపి అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి,టిడిపి మాజీ మండల అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జి మోహన్ మురళి, రాష్ట్ర సంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి,క్లస్టర్ ఇన్చార్జి చంగల్రాయి రెడ్డి, పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి రజినీకాంత్,పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు చంద్రబాబురెడ్డి, పార్లమెంటు వాణిజ్య విభాగా కార్యదర్శి రమణా రెడ్డి, నియోజకవర్గ టిఎన్టిసి ఉపాధ్యక్షులు గంగయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరప్రసాద్, యూనిటీ ఇన్చార్జ్ శ్రీరాములు రెడ్డి, మాజీ సర్పంచులు,మొగిలయ్య రాజేంద్రన్, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటాద్రి నాయుడు, మునికృష్ణారెడ్డి, చంగలపండు రెడ్డి, దామోదర్ రెడ్డి బూత్ కమిటీ కన్వీనర్లు రాజశేఖరవర్మ, బుజ్జి బాబు, కుమార్, మురళీమోహన్, వెంకటరెడ్డి ముఖ్య నాయకులు నాగరాజు రెడ్డి రమేష్ నాయుడు బాలన్న చిన్నమిరెడ్డి జనసైనికులు పాల్గొన్నారు.

# జనసేన - టిడిపి ఆత్మీయ సమావేశం ఏర్పాటు



**పత్తికొండ, నవంబర్ 18 (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం జనసేన, టీడీపీ ఆత్మీయ సమావేశ0 పత్తికొండలో టిడిపి ఆఫీసులో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గం నిర్వహణ బాధ్యులు సిజి రాజశేఖర్ మరియు పత్తికొండ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్యాం కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు ఉమ్మడి కార్యాచరణకు మనవంతు కృషి చేద్దామన్నారు. కలిసికట్టుగా మన గళాన్ని, మన ప్రత్యేకతను చాటుద్దాం. ఈరోజు నియోజకవర్గ స్థాయిలో మీటింగ్ చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం, అదేవిధంగా మండల స్థాయి గ్రామస్థాయి మీటింగులు కూడా అతి త్వరలో నిర్వహించి ఉమ్మడి ప్రణాళికల ప్రకారం 2024లో పత్తికొండ నియోజకవర్గంలో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి విజయం సాధించడం కోసం, కలిసికట్టుగా పనిచేస్తామని తెలియజేశారు. అదేవిధంగా జనసేన టిడిపి కార్యకర్తలకు మేము ఎప్పుడూ అండదండగా ఉంటామని ఏ కష్టం వచ్చినా ఎవరైనా ఇబ్బందులు పెడితే ఎల్లప్పుడూ ప్రతి ఒక్కరికి మేము అందుబాటులో ఉంటామని తెలియజేశారు. వైసిపి ప్రభుత్వాన్ని 2024లో ఆంధ్ర రాష్ట్రం నుండి విముక్తి కల్పించడానికి జనసేన పార్టీ టిడిపి పార్టీ ఏకమయ్యాయని ఈసారి ఎట్టి పరిస్థితిలో పత్తికొండ నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకొని తీరుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి బీసీ సెల్ అధ్యక్షుడు రామనాయుడు, టిడిపి ముఖ్య నాయకులు, పాల్గొన్నారు మరియు జనసేన పార్టీ నాయకులు, గోవిందు, క్రాంతి కుమార్, నాయికల్ బాబ్జి, ఇస్మాయిల్, నూర్ భాషా, ఆర్కే నాయుడు, నరేష్, మధు నాయుడు, నాగేశ్వరరావు, పులి శేఖర్, ఎర్రి స్వామి, వడ్డే విరేష్, మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# షైక్పేట్ లో బిజెపి ఆధ్వర్యంలో పాదయాత్ర



**హైదరాబాద్, నవంబర్ 18 (జనస్వరం) :** జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, శనివారం తన పాదయాత్రను షేక్పేట్ డివిజన్ నుండి ప్రారంభించారు. షేక్పేట్ డివిజన్లో వినాయక నగర్, బాలాజీ నగర్, సిద్ధి వినాయక నగర్, ఓయూ కాలనీ, హరిజన బస్తికుండ లో జరిగింది. ఈ కార్యక్ర మంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు శివకుమార్, సత్తిరాజు, చరక మహేష్, కందిమోహన్ రెడ్డి, శం కర్, సుమలత, రాధిక, సత్యనారాయణ యాదవ్ తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో సైకో ప్రభుత్వానికి ప్రజలే ఓటుతో బుద్ధి చెప్తారు



**సర్వేపల్లి, నవంబర్ 18 (జనస్వరం) :** జనసేన, టీడీపీల పిలుపుమేరకు రోడ్లపై నిరసన వ్యక్తం చేయడం జరిగింది. వెంకటాచలం మండలంలో మరమ్మతులకు గురై గుంటలు ఏర్పడి దెబ్బతిన్న కనుపూరు - చౌటపాలెం రోడ్డుపై జనసేన, టీడీపీ నాయకులతో కలిసి వరి నాట్లు నాటి నిరసన వ్యక్తం చేశారు. జనసేన ఇంచార్జ్ బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇప్పటివరకు రోడ్లపై ఏర్పడిన గుంటలలో తట్టెడు మట్టి వెయ్యలేదు. రాష్ట్ర ప్రజల తరపున ఇప్పటికే పలుమార్లు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జనసేన పార్టీ నివేదికల రూపంలో రోడ్ల దయనీయస్థితి, అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం మండలం అంటే దేశ స్థాయిలో ఒక మంచి గుర్తింపు ఉందన్నారు. అందుకు కారణం పూర్వపు ఉపరాష్ట్రపతి పెద్దలు ముప్పరపు వెంకయ్య నాయుడు సొంత మండలం కావడంతో అలాంటి మండలంలో వెంకయ్య నాయుడు గారి సొంత గ్రామానికి వెళ్లే రోడే గుంటలతో దారుణంగా తయారైంది. సర్వేపల్లి ప్రజలు రెండుసార్లు కాకాని గోవర్ధన్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించగా ఆయన మాత్రం ప్రజలకు చేసింది ఏమీ లేదు. మరమ్మత్తులో గురై అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను బాగు చేయించడానికి వైసీపీ ప్రభుత్వం వద్ద డబ్బులు లేకుంటే సర్వేపల్లి నియోజకవర్గంలో గ్రావెల్ అమ్మిన డబ్బులు ఎక్కడికి వెళ్లాయి. ఆ గ్రావెల్ డబ్బులను రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల కోసం ఖర్చు పెట్టడానికి ఎత్తి పెట్టుకున్నారా ?? మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా రాబోయే ఎన్నికల్లో డిపాజిట్లు లేకుండా ఓడిపోవడం ఖాయమన్నారు. జనసేన, టీడీపీలు కలిసి రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సర్వేపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వెంకటాచలం మండల అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరి రాధాకృష్ణ నాయుడు, జనసేన పార్టీ మండల నాయకులు శ్రీహరి, కాజా, అశోక్, మల్లి, తదితరులు పాల్గొన్నారు

# హెలికాప్టర్ సీఎంకి రోడ్ల దుస్థితి ఎలా కనబడుతుంది

కోన తాతారావు



**గాజువాక, నవంబర్ 18 (జనస్వరం) :** వైకాపా ప్రభుత్వం రహదారుల నిర్వహణలో వైఫల్యం వలన అవి నరకానికి నకళ్లుగా మారిన తీరుని జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు, విశాఖ అర్బన్ సమన్వయకర్త, గాజువాక నియోజకవర్గ ఇన్చార్జ్ కోన తాతారావు ఎండగట్టారు. విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి పర్యటనలు అన్నీ హెలిక్యాప్టర్లోనే! రోడ్లు మీద తిరిగితే రోడ్లు అద్వానా దుస్థితి, వాస్తవాలు కళ్ళకు కనిపిస్తాయని తెలిపారు. జనసేన మరియు టిడిపి ఆధ్వర్యంలో.. గుంతల మయమైన గాజువాక బీసీ రోడ్డును యుద్ధ ప్రాతిపదిక నిర్మించాలని మహా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవీఎంసీ వార్షిక బడ్జెట్లో రోడ్లు నిర్వహణకు 428కోట్లు కేటాయించారు అవి ఎటో వెళుతున్నాయో అర్థంకానీ పరిస్థితి, మరొక పక్క వైసిపి ఎంపీ వెంచర్లుకు, స్థానిక ఎమ్మెల్యే ఇళ్ల దగ్గర, వారి అనుచరులు లేఔట్లు దగ్గర రోడ్లుకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ప్రజలు నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్ము ప్రజా అవసరాలకి ఖర్చు చేయక పోవటాన్ని తీవ్రంగా ఖండించారు. జగన్ రెడ్డి ప్రభుత్వ అవినీతిని, అరాచకాలపై ప్రజలు తరుపున గొంతెత్తున్న ప్రతిపక్ష నాయుకులను అక్రమంగా అరెస్టుల వున్న శ్రద్ద.. ప్రమాదాలకు కారణమవుతున్న అద్వానంతో ఛిద్రమైన రోడ్లనిర్వహణలో చూపే అశ్రద్ధ ఎన్నో కుటుంబాలు బలి అయ్యాయని, రోడ్లు నిర్మించలేని చేతగాని ఈ ప్రభుత్వం త్వరలో ఇంటిదారి పడుతుందన్నారు. అందుకనే జన సేన - టిడిపి ఉమ్మడి ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు యుద్ధ పాతిపదిక నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి అభివృద్ధి చేయకుండా, ఈ రాష్ట్ర సంపదను జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ఉన్న వైసీపీ నాయకులు దోచుకు తింటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర పార్టీ కార్యదర్శి గడసల అప్పారావు, జనసేన రాష్ట్ర నాయకులు తిప్పల రమణారెడ్డి, గాజువాక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి కార్పొరేటర్ బోండా జగన్, జీవీఎంసీ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జనసేన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దల్లి గోవింద రెడ్డి, 67 వార్డ్ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, 79 వార్డ్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస రావు, 75 వ వార్డు ఇంచార్జ్ పులి వెంకటరమణారెడ్డి, జనసేన నాయకుల గంధం వెంకటరావు, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, అధిక సంఖ్యలో జనసేన మరియు టిడిపి నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# రోడ్ల దుస్థితిపై జనసేన - టిడిపిల ఉమ్మడి నిరసన



**ఆముదాలవలస, నవంబర్ 18 (జనస్వరం) :** నియోజకవర్గంలో శ్రీకాకుళం ఆముదాలవలస ప్రధాన రహదారి పై చింతాడ వద్ద జనసేన తెలుగుదేశం పార్టీలు ఉమ్మడిగా "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది" పేరుతో, పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టాయి. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ జనసేన పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ రావు ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా పేడాడ రామ్మోహన్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, ఆముదాలవలసలో రహదారులు మృత్యుద్వారాలను తలపిస్తున్నాయని, నిత్యం వేలాదిగా రాకపోకలు సాగించే ఆముదలవలస శ్రీకాకుళం ప్రధాన రహదారి గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు కాబడిన నేటికీ పనులు జరగకపోవడం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అన్నారు. స్థానికంగా సభాపతి సీతారాం సొంత నియోజకవర్గంలో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సాధించేందుకు తెలుగుదేశం జనసేన పార్టీలో సంయుక్తంగా పోరాడి వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అనంతరం కూన రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పవన్ కళ్యాణ్ ఉమ్మడిగా ఎన్నికలకు సిద్ధమవడం అభినందనీయమని తెలిపారు. అలాగే ఆముదాలవలస నియోజకవర్గంలో జరిగిన అవినీతి అక్రమాలపై రానున్న రోజుల్లో జనసేనతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్ జనసేన సీనియర్ నాయకులు పాత్రుని పాపారావు, మండల అధ్యక్షులు కొత్తకోట నాగేంద్ర, పైడి మురళీమోహన్, ఎలకల రమణ, ఎంపీటీసీ అంపిలి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# వంజంగి కొండ సందర్శకుల టికెట్ రేట్లు దారుణం

వంపూరు గంగులయ్య



**పాడేరు, నవంబర్ 18 (జనస్వరం) :** పాడేరు జనసేనపార్టీ నాయకులు పాడేరు మండలంలో గలా ప్రముఖ పర్యాటక కేంద్రాన్ని సందర్శించారు. పాడేరు నుంచి సుమారు 8 కిలోమీటర్ల దూరంలో గల వంజంగి కొండను చేరుకోవాలంటే రహదారి సౌకర్యం బాగున్నప్పటికి జి.మాడుగుల రోడ్డు నుంచి కరకపుట్టు గ్రామ రహదారి మార్గాన పర్యాటకులు వంజంగి కొండను చేరుకోవడానికి సరైన రహదారి లేదన్నారు. ఈ రోడ్డు సౌకర్యం కూడా ప్రభుత్వం ఏర్పరిస్తే పర్యటకంగా మంచి ఆదాయ వనరుగా జిల్లాకి మంచి ఆర్థికంగా లాభసాటిగా ఉంటుందని జనసేనపార్టీ పాడేరు డా..వంపూరు గంగులయ్య గారన్నారు. అయితే ఇటీవలే కాలం నుంచి కొండను చేరుకోవడానికి చెక్ పోస్ట్ ఏర్పరచడం బాగున్నప్పటికి పర్యాటకుల సందర్శనార్థం టెంట్ కి 50రూపాయల చొప్పున, అలాగే బైక్కి గతంలో 50 రూపాయల పార్కింగ్ రుసుము చెల్లిస్తే ఇప్పుడు 100రూపాయలు వసూలు చేయడమేమిటో అర్థం కావట్లేదు అలాగే 4 వీలర్స్ కి 200 రూపాయలు వసూలు చేయడం ఒకరకంగా పర్యాటకులను దోచుకోవడమేనని అన్నారు. సరైన సదుపాయాలు కల్పించకపోగా ఈ నిలువు దోపిడేమిటో ప్రజాప్రతినిధులకు నిజంగా తెలియదా? నిజంగానే ఆ నిధులను గ్రామాభివృద్ధికి కేటాయిస్తే సంతోషిస్తామన్నారు. జనసేనపార్టీ పాడేరు సమన్వయ కర్త అరకు పార్లమెంట్ ఇన్చార్జ్ డా.గంగులయ్య ప్రభుత్వ తీరుని తీవ్రంగా విమర్శించారు. పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళి కృష్ణ, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, చింతపల్లి మండల అధ్యక్షులు వంతల బుజ్జిబాబు, కొయ్యూరు మండల అధ్యక్షులు గూడెపు లక్ష్మణ్, గూడెం మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లుపై పడవలు వదిలి నిరసన



**శ్రీకాళహస్తి, నవంబర్ 18 (జనస్వరం) :** జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలు, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గుంతలమయం అయిన రోడ్లు గురించి డిజిటల్ క్యాంపెయిన్ ద్వారా జగన్ ప్రభుత్వం వైఫల్యాన్ని ప్రజలకి తెలిసే కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా ఆధ్వర్యంలో జనసేన - టీడీపీ నాయకులు శ్రీకాళహస్తి పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీ, దక్షణ కైలాసగిరి కాలనీ, తొట్టంబేడు మండలం కొత్త కండ్రిగ గ్రామాల్లో పర్యటించి గుంతలమయం అయిన రోడ్డులో పడవలు వదిలి నిరసన వ్యక్తం చేశారు. గుంతల రోడ్ల చిత్రాలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో హాష్ టాగ్ #GunthalaRajyamAP #WhyAPHatesJagan పేరుతో ప్రచురించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 4.5 సం. తట్టెడు మట్టి వెయ్యలేని ముఖ్యమంత్రి 3 రాజధానులు కడుతాడా, కొత్త రోడ్లు వెయ్యలేదు, కనీసం గుంతలకి మట్టి కూడా వెయ్యలేని దయనీయ పరిస్థితిలో రాష్ట్రం ఉంది. గుంతలమయం అయిన రోడ్డు లో ప్రజల ప్రయాణం తీవ్ర ఇబ్బందిగా వాహన దారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. 5 నెలల్లో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని రోడ్లు బాగు చేసి, అవసరం అయిన దగ్గర కొత్త రోడ్లు వేస్తామని ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పాల గోపి, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు పేట చంద్ర శేఖర్, రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, దినేష్, కవిత, గురవయ్య, జ్యోతి రామ్, రాజేష్, సురేష్, జనసైనికులు శివ, హేమంత్, తులసీ రామ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెంలో అడుగడుగునా ప్రజలతో పల్లెపోరు



**తాడేపల్లిగూడెం, నవంబర్ 18 (జనస్వరం) :** పెంటపాడు మండలం దర్శిపర్రు గ్రామంలో రెండవ రోజు పల్లెపోరు విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్ తనయులు రాజేష్ ఇంటింటికి తిరుగుతూ జనసేన మేనిఫెస్టో కరపత్రం పంచిపెట్టారు. రాజేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రోడ్లు, డ్రైనేజీ, మంచి నీటి వ్యవస్థపై ప్రజలు ప్రశ్నిస్తే పథకాల పేరుతో ప్రజల్ని భయభంతులు చేసి వాళ్ళ నోరుల్ని నొక్కేస్తున్నారని ఈ నాలుగున్నర సంవత్సరాలు అభివృద్ధి పనులకు వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ నీ మరో 15 సంవత్సరాలు వెనక్కి నెట్టేసిందనీ బొలిశెట్టి రాజేష్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంట పాడు మండలం అధ్యక్షులు పుల్లా బాబీ పెంటపాడు మండల పల్లేపోరు నిర్వహణ కమిటీ జగత్ సోమశేఖర్, స్థానిక నాయకులు జనసేన సర్పంచ్ కోలా శేషవేణి, ఉపసర్పంచ్ కోలా మార్కండే యులు, వీరంశెట్టి పలపరాజు, పాలూరి భూపాల్, ఐతం వెంకన్న బాబు, సుంకర సంతోషం, దంగేటి అన్నవరం, ఏపూరి కోటి, దాసరి నాగభూషణం తదితరులు మరియు తాడేపల్లిగూడెం జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# గ్యాస్ ఉచిత పంపిణీలో భారీగా నిలువు దోపిడి



**ఎమ్మిగనూరు, నవంబర్ 18 (జనస్వరం) :** కేంద్ర ప్రభుత్వం పేదలకోసం ప్రతిష్టాత్మకంగ ప్రవేశ పెట్టిన ఉజ్వల్ స్కీమ్ ఏజెన్సీ వారికి వరంగాను పేదలకు శాపంగాను మారిందని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ మీడియా ఇంఛార్జి గానిగ బాషా తెలిపారు. గొనేగండ్ల మండల కేంద్రం లో ఉన్నా శ్రీ దుర్గా భవానీ గ్యాస్ ఏజెన్సీ నందు అర్హులైన పేదలకు పంపిణీ చేసే ఉజ్వల్ స్కీమ్ ద్వారా వంట గ్యాస్ అందాలంటే డాక్యుమెంట్ ఛార్జీలు రూ 200 అప్లికేషన్ ఫారం నమోదు కోస ం అదనంగా రూ 50 ఇచ్చిన వారి పేరును మాత్రమే నమోదు చేస్తారని లేదంటే అర్హత ఉన్నా వారికి కనెక్షన్ కట్ తప్పదన్నారు. గ్యాస్ కనెక్షన్ అందాలంటే ఏజెన్సీకి చెయ్యి ఎంత ఎక్కువ తడిపితే అంత త్వరగా గ్యాస్ అందుతుందని లబ్ధిదారులు వాపోతున్నారు. రూ 500 కంటే ఎక్కువగానే అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ఉజ్వల్ పథకాన్ని తూట్లు పొడుస్తూ అర్హులైన లబ్ధదారుల నుండి నిలువు దోపి డి చేస్తున్న గ్యాస్ ఏజెన్సీపై విచారణ జరిపించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# చీపురుపల్లి నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిపై ఆందోళన



**చీపురుపల్లి, నవంబర్ 18 (జనస్వరం) :** నియోజకవర్గం టీడీపీ-జనసేన పార్టీలు రాష్ట్రంలో ఉన్న రోడ్ల దుస్థితిపై ఆందోళన పిలుపునివ్వడం జరిగింది. చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి - జనసేన ఆధ్వర్యంలో రోజు గరివిడి -గర్భాం రోడ్ పై నిరసన కార్యక్రమం చేయటం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కిమిడి నాగార్జున, దన్నాన రామచంద్రుడు, పైల బలరాం, టిడిపి మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇంఛార్జి విసినిగిరి శ్రీనివాస రావు, తుమ్మగంటి సూరి నాయుడు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, వీరమహిళ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుంతల ఆంధ్ర ప్రదేశ్‌కి దారేది



**విజయనగరం, నవంబర్ 18 (జనస్వరం) :** పార్వతీపురం మండలంలో వెంకంపేట రోడ్డు రహ దారిపై అధ్వానమైన రోడ్ల దుస్థితిని ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా డిజిటల్ క్యాంపెనింగ్ రూపం లో తెలియపరచడం కోసం జనసేన తెలుగుదేశం పార్టీలో ఉమ్మడిగా కార్యక్రమాన్ని చేయడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసేన టీడీపీ సమన్వయ కర్త ఆదడా మోహన్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి బోనెల విజయ్ చంద్ర, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఆగురు మణి, పార్వతీపురం సీనియర్ నాయకులు చందక అనిల్, మండల నాయకులు, పట్టణ నాయకులు టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గెడివారిపల్లి ఎస్టీ కాలనీలో వెలుగులు నింపిన జనసేన



**రాజంపేట, నవంబర్ 18 (జనస్వరం) :** కడపజిల్లా రాజంపేట నియోజవర్గం సిద్ధవటం మండలం లో బొగ్గెడివారిపల్లి పంచాయితీలో దుర్గమ్మ (ఎస్టీ కాలనీ) ప్రజలకు 10 సంవత్సరాల నుంచి అక్కడి ప్రజలకు వీధిలైట్లు లేవు. ఈ సమస్యను సిద్ధవటం మండలం జనసేన నాయకుల దృష్టికి తీసుకు వెళ్ళగా వారు అక్కడికి వెళ్లి పరిశీలించడం జరిగింది వారి పరిస్థితి చూసి చెల్లించడం జరిగింది. ఎన్నోసార్లు స్పందనలో జగనన్నకు చెబుతాం కార్యక్రమం సిద్ధవటంలో జరిగినప్పుడు కలెక్టర్‌కి వినతి పత్రం దుర్గమ్మ కాలనీ ప్రజలతోపాటు జనసేన పార్టీ సిద్ధవటం మండలం ఇంచార్జ్ రాజేష్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కలెక్టర్ అధికారులు మీద సీరియస్ అవ్వడం జరిగింది అధికారులు ఏమాత్రం ఇప్పటివరకు ఈ సమస్య పట్టించుకోకపోవడం శూన్యం ఈ విషయం సిద్ధవటం మండలం జనసేన నాయకులు జనసేన పార్టీ రాజంపేట నాయకులు ఎల్లటూరి శ్రీనివాస్ రాజుకి తెలియ జేయడం జరిగింది. తానువెంటనే స్పందించి ఎల్లటూరి శ్రీనివాసరాజు వారు సొంత నిధులతో 5 వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. సిద్ధవటం మండలం నాయకులు దగ్గరుండి వీధిలైట్లు బిగించడం జరిగింది బుగ్గెడివారిపల్లి వారి పంచాయితీ దుర్గమ్మ ఎస్టీ కాలనీ ప్రజలు రాజంపేట జనసేన నాయకులు ఎల్లటూరి శ్రీనివాస్‌కి అక్కడి ప్రజలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండలం ఇంచార్జ్ కొట్టే వెంకట రాజేష్, పెద్దపల్లి పంచాయితీ జన సైనికుడు వెంకట్, స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగింది.

## రాజోలులో గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది



రాజోలు, నవంబర్ 18 (జనస్వరం) : నియోజకవర్గ మామిడికుదురు మండలంలో జనసేన, టీడీపీ పార్టీ ఆదేశాల మేరకు గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమం చేపట్టారు. జగన్నపేట టు ఆదుర్రు రోడ్‌లో గల ఈదరాడ గ్రామంలో రోడ్ల దుస్థితిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్కి పురం జనసేన ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి రాము,, మేకల యేసుబాబు, యెరుబండి చిన్ని, యెరు బండి నాగముత్యం,, మంగేనా హైమతి, ఈదరాడ కొమరాడ, జనసేన, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన, తెలుగుదేశం ఉమ్మడి సారథ్యంలో రోడ్లపై నిరసన కార్యక్రమం



**ఎచ్చర్ల, నవంబర్ 18 (జనస్వరం) :** గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది కార్యక్రమంలో నేడు ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఎచ్చెర్ల మండలం, తోటపాలేం నుంచి కొత్తపేట వెళ్లి గుంతల రోడ్డు వద్ద నిరసన తెలిపారు. ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకులు (సమన్వయకర్త) రాష్ట్ర కార్యనిర్వహణ వైస్ ప్రెసిడెంట్ డా విష్వక్సేన్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వ అవినీతిని, అరాచకాలపై ప్రజలు తర పున గొంతెత్తున్న ప్రతిపక్ష నాయుకులను అక్రమంగా అరెస్టుల వున్న శ్రద్ద.. ప్రమాదాలకు కారణ మవుతున్న అద్వానంతో ఛిద్రమైన రోడ్లునిర్వహణలో చూపే అశ్రద్ధ ఎన్నో కుటుంబాలు బలి అయ్యా యని, రోడ్లు నిర్మించలేని చేతగాని ఈ ప్రభుత్వం త్వరలో ఇంటిదారి పడుతుందన్నారు. అందుకనే జనసేన–టిడిపి ఉమ్మడి ప్రభుత్వం రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఎచ్చెర్ల టిడిపి యువ నాయకులు, టిడిపి రాష్టకార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, అలాగే జనసేన మండల అధ్యక్షులు, తమ్మినేని శ్రీనివాస్, గోవిందా రెడ్డి, దుర్గారావు– టీడీపీ మండల అధ్యక్షులు, జనసేన నాయకులు వడ్డాది శ్రీనివాసరావు, గొర్లె సూర్య, కాకర్ల బాబాజీ, బలరాం, చిరంజీవి, రాజేష్, నాయుడు జనసైనికులు, వీరమహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎగువ కురవంకలోని భువనేశ్వరినగర్ లో జనసేన ఇంటింట ప్రచార కార్యక్రమం



**మదనపల్లి, నవంబర్ 18 (జనస్వరం) :** ఎగువ కురవంక లోని భువనేశ్వరి నగర్ లో జనసేన ఇంటింట ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మదనపల్లి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధిని చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె జనసేన నాయకు లు శ్రీరామ రామాంజనేయులు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి దారం అనిత, తులసి శ్రీనివాస్, దారం హరి ప్రసాద్, గుమ్మిశెట్టి గోపాలకృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి గని, శంకర, చందు, గుణ, తెలుగుదేశం తరపున కురువంక మాజీ సర్పంచ్ పసుపులేటి మోహన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి వినోద్ కుమార్, ఈశ్వర్, పెద్ద ఎత్తున జనసేన తెలుగుదేశం సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## కోడుమూరులో జనసేన - టీడీపీ ఆత్మీయ సమావేశం



**కోడుమూరు, నవంబర్ 18 (జనస్వరం) :** నియోజకవర్గంలో టిడిపి కార్యాలయంలో జనసేన, టీడీపీ ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరు పార్టీల సమన్వయ కమిటీ సభ్యులు భవిష్యత్తులో అధికార పార్టీని గద్దె దించే దిశగా అందరం ఐక్యమత్యంతో ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి 2024 ఎలక్షన్ లో ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించే దిశగా కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమావేశాల నిర్వహణ సంప్రదింపుల సమన్వయ బాధ్యుడు ఆకెపోగు రాంబాబు, తెలుగుదేశం పార్టీ కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి ఆకెపోగు ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ నాయకులు లక్ష్మన్న, కృష్ణ బాబు, షాలు భాష, మహబూబ్ బాషా, మౌలాలి, నాగ రాజు, వెంకట రాముడు, చిన్న ఎల్లప్ప, కృష్ణ, రహమతుల్లా, నగేష్, సురేంద్ర, కుమార్, దేవమ్మడ జాన్, షేక్షావలి, ఉమర్, ఫరూక్, అహ్మద్, రాము, షేక్షావలి, విజయ్ కుమార్, మధు నాయుడు, రాజు, సోమశేఖర్ వీర మహిళ రవణమ్మ గారు పాల్గొన్నారు.

## జనసేన-టిడిపి ఆధ్వర్యంలో "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది"



**గుంతకల్, నవంబర్ 18 (జనస్వరం) :** నియోజకవర్గం జనసేన – టిడిపి సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంఠ మరియు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు ఆర్ జితేంద్ర గౌడ్ జనసేన – తెలుగుదేశం పార్టీల ఉమ్మడి సారథ్యంలో "గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది" వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇరు పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పాత గుంతకల్, వాల్మీకి సర్కిల్ నుండి ధోని ముక్కల రోడ్డు వరకు చిదిలమైన రోడ్డు దుస్థితిని చూపిస్తూ డిజిటల్ క్యాంపెనింగ్ చేస్తూ నిరసన ర్యాలీని నిర్వహించి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆర్టీసీ బస్ చార్జీలు పెంచడం, పెట్రోల్, డీజిల్ పై సెస్ పేరిట కోట్లాది రూపాయలు వసూలపై ఉండే దృష్టి రోడ్లు వేయడంలో లేదు. ప్రజలకు కావాల్సిన మౌళిక వసతుల రూపకల్పనలో వైసిపి ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు జనసైనికులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211 REGD NO : APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.